# అడవి జంతువులను వేటాడి చంపిన యువకుడు అరెస్టు



వేంపల్లె మేజర్‌న్యూస్: ఇన్‌స్టాగ్రామ్‌లో లైకుల కోసం ఓ యువకుడు నోరులేని మూగ జీవాలపై తన వికృత క్రీడను ప్రదర్శించాడు. సమాజంలో జంతువులను ప్రేమించే వారితోపాటు.. హింసించే వాళ్లు కూడా ఉన్నారు. అయితే మూగ జీవాలను చంపుతే ఎవరు అడిగేవారు ఉండరులే అనుకొని ఓ యువకుడు పెంపుడు కుక్కలతో వేటకు వెళ్లడం, అడవిలో జంతువులను చంపడం, ఇన్‌స్టాగ్రామ్‌లో వాటి లైకుల కోసం పోస్టులు చేయడం అలవాటుగా మార్చుకున్నాడు. అయితే ఆ యువకుడు ఊహించని విధంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన జంతు ప్రేమికులు ఆ యువకునికి అదిరిపోయే షాక్ ఇచ్చారు. కట్ చేస్తే వేంపల్లె ఫారెస్ట్ అధికారులు అతని అరెస్టు చేసి కటకటాల పాలు చేశారు. ఈ ఘటన ఉమ్మడి కడప జిల్లా గాలివీడు మండలం వడ్డేపల్లెలో చోటుచేసుకుంది. జిల్లా ఫారెస్ట్ అధికారి సందీప్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ యువకుడు అరెస్టు చేశామన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. ఉమ్మడి కడప జిల్లాలోని గాలివీడు మండలం 6లో

17 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
17 బుధవారం, జులై 2024 పేజీలు: 08

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

**కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం**
**టిడిపి కార్యకర్తల పార్టీ**
**పార్టీతోపాటు, కార్యకర్తల సంక్షేమమే తన లక్ష్యం**
**అధినేత ఆదేశాలు పాటించడమే తన కర్తవ్యం**
**రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: టిడిపి కార్యకర్తల పార్టీ అని, ఎటువంటి లాభాపేక్ష లేకుండా అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి వెన్నుదన్నుగా నిలిచే కార్యకర్తలు టిడిపి పార్టీ సొంతమని, మరి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడమే తన ధ్యేయమని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చెమ్మర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలతో పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి సంబంధించి ప్రతి కార్యకర్త కుటుంబ సభ్యుడేనని, కావున పార్టీ పై కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు హక్కు ఉంటుందని, కార్యకర్తలను కాపాడుకున్నప్పుడే పార్టీకి మనుగడ ఉంటుందని, అందుకే అధినేత నుండి యువనేత వరకు ప్రతి ఒక్కరు పార్టీలో కార్యకర్తకు సముచిత గౌరవం ఇస్తారని, 6లో




## పలువురు నెత్తిన శటగోపం పెట్టేందుకు సర్వం సిద్ధం - ఎన్నికలలో భారీగా బెట్టింగులు

## నష్టాలతో దుకాణం సర్దేందుకు సిద్ధమవుతున్న వైనం - ఎవరి కొంప మునగనుందో!

ఐ పి ఈ పేరు చెప్పగానే ఎవరికైనా వడ్డీలు వస్తాయని, లాభాలు వస్తాయని డబ్బులు ఇచ్చిన వారి గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. డబ్బులు తీసుకున్న వారికి ఎటువంటి టెన్షన్ లేకపోయినా ఇచ్చిన వారు మాత్రం ఐపీ అనే మాట వింటేనే గుండె ఆగిపోయే పరిస్థితి గతంలో అనేకమార్లు చూసాం. ఈ ఐపీ దెబ్బకు అనేకమంది రోడ్ల పాలైన సందర్భాలు కూడా కోకొల్లలు. ప్రస్తుతం రైల్వే కోడూరు నియోజకవర్గ కేంద్రంలో కూడా ఇలాంటి ఐపీ బాంబే పేల్చేందుకు కొందరు రంగం సిద్ధం చేసుకున్నారని పుకార్లు షికార్లు చేస్తుండడం గమనార్హం. 4లో

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: అప్పు తీసుకున్నవాడు ఆనందంగా ఉంటే ఇచ్చినవాడు మాత్రం తమ డబ్బు తిరిగి వస్తుందని పరిస్థితి ప్రస్తుత కాలంలో దాపరించి ఉంది. ప్రస్తుతం ఎక్కడ చూసినా అవకాశవాద పరిస్థితులే కనిపిస్తున్నాయి తప్ప మంచికి తావు లేదన్నది ముమ్మాటికీ సత్యం. ముఖ్యంగా అనేక ప్రాంతాలలో అవసరానికి భారీగా డబ్బులు తీసుకోవడం, ఆస్తులు పోగు చేసుకోవడం, ఏదో ఒక సమయంలో సహాయం చేసిన వారిని నట్టేట ముంచుతూ ఐపి పెట్టి ఉడాయించడం చూస్తూనే ఉన్నాం. ఇలాంటి సంఘటన అతి త్వరలో రైల్వే కోడూరులో జరిగే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇందుకు ప్రధాన

# లంకమల అభయారణ్యంలో కూంబింగ్

## 18 ఎర్రచందనం దుంగలు స్వాధీనం స్మగ్లర్లు పరారీ



వార్త 6 లో

# పేదవారికి ఓ న్యాయము ... ఉన్నవారికి మరో న్యాయమా...

రాయచోటి, మేజర్ న్యూస్: అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో పొందుపరచిన చట్టాలు అందరికి సమానమే. చట్టాలు ధనికులకు ఒక విధంగా.. పేదవారికి ఒక విధంగా రాజ్యాంగం రూపుదిద్దుకోలేదు. చట్టం ముందు అందరూ సమానమే. కానీ అన్నమయ్య జిల్లా రాయచోటి తహసీల్దార్ జయన్న పేదలకు ఒక విధంగా.. ఉన్న వారికి మరోక విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. విషయానికొస్తే... రాయచోటి సుండుపల్లె మార్గం మోడల్ స్కూల్ ఎదురుగా ఉన్న జగనన్న కాలనీలలో నిరుపేదలకు ఇచ్చిన స్థలాలను కాజేసి గుట్టు చప్పుడు కాకుండా బంగ్లాలను కట్టుకున్న దొరలను వదిలి గవర్నమెంట్ ఇచ్చిన ఒకటిన్నర స్థలంలో ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్న ఒక శ్రామికుడు ఇంటి ముందుర ఎవ్వరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా పని మొట్లు, కోళ్లను సంరక్షించు కునేందుకు నిర్మించుకున్న గోడను రాయచోటి తహసీల్దార్ జయన్న ఏమాత్రం కరుణ లేకుండా కూల గొట్టడం విమర్శలకు దారితీస్తోంది.



మిగతా 4 లో

# దోమకాటు-ఆరోగ్యానికి చేటు

### జిల్లా మలేరియా అధికారి మనోరమ



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లెలలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మనోరమ మాట్లాడుతూ దోమ పుట్టుకను నివారించాలి. దోమ కాటు ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి ప్రమాదకరమైన వ్యాధులను సంక్రమించే అవకాశం ఉంది. ముఖ్యంగా దోమల వ్యాప్తిని నివారిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు, దోమల నివారణ కు ప్రతి శుక్రవారము డ్రై ఫ్రైడేగా నిర్ధారించి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్ళి ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్త చెదారాలను తొలగింప జేయడంతో పాటు మొక్కలు, నీటి కుండీలు, రుబ్బు రోళ్లల్లో ఉన్న నీటిని నిల్వలను తొలగించేసేలా చర్యలు తీసుకుంటున్నారు. దోమ వ్యాప్తి నివారణలో భాగంగా కదలిక లేని నీటి నిల్వలపై దోమలు గుడ్లు పెట్టి 8 నుండి 10 రోజులలోపు దోమగా రూపాంతరం చెందుతుందని ప్రజలకూ వివరిస్తున్నారు. అని మనోరమ అన్నాను. కార్యక్రమంలో సబ్‌యూనిట్అధికారి సిద్దయ్య, యం.పి హెచ్.ఈ.ఓ శంకర రెడ్డి సూపర్ వైజర్ శశికళ సి. హెచ్. ఓ సోమేశ్వరీ ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల కళాశాలలో వైద్య అవగాహన సదస్సు

### హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ భవాని



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం వైద్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రముఖ వైద్యులు డాక్టర్ భవాని హాజరయ్యారు. ఇందులో ముఖ్యంగా దంత వ్యాధులు, స్త్రీ సమస్యలు, ఆహార అలవాట్లు,ఆరోగ్య చిట్కాల పట్ల విద్యార్థినులకు అవగాహన కల్పిం చారు. సివిల్ సర్వీసెస్‌కు, పోటీ పరీక్షలు, చదువు పట్ల ఎలా ప్రిపేర్ కావాలి, ప్రిపరేషన్ వంటి విషయాలపై శేఖర్ అవగాహన కల్పించారు. హెడ్ కానిస్టేబుల్ రామమూర్తి తన మాటల గారడీతో విద్యార్థినులకు క్రమశిక్షణ,తల్లి దండ్రుల పట్ల విధేయత గుర్చి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ విద్య, వైద్య, క్రమశిక్షణతోపాటు అనేక విషయాలు గురించి తెలిపారు. శివపార్వతి దేవి విద్యాపరమైన విషయాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగురెడ్డెప్పరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవం



మదనపల్లె,మేజర్ న్యూస్ : చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 40వ వార్షికోత్సవ కార్యక్రమా నికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి నిలు కుటుం బాలకు పట్టుకొమ్మలని అభివర్ణించారు. మంచి చదువుల ద్వారానే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, ఉన్నత శిఖరాలను అధిరో హించి, మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కళా శాలకు ఏవి అవసరమైన తన దృష్టికి తెస్తే వెంటే ఏర్పాటు చేయిస్తామని భరోసానిచ్చారు. అనంతరం విద్యార్థినిలకు నిర్వహించిన వ్యాసరచన, డ్రాయిం గ్, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అంద జేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు నాయకులు నాదెండ్ల విద్యాసాగర్, నాగూర్‌వలి, గంగారపు రామ్మూర్తినాయుడు, షంషీర్, జీవి నాయుడు, పొదల నరసింహులు, పూలకుంట్ల హరిబాబు, బాలు పవర్‌స్టార్ పాల్గొన్నారు.

# విగ్రహ ఆవిష్కరణకు స్థలం కేటాయించండి



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలో ఏర్పాటు చేయబోవు భారత దేశ ప్రథమ స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ విష్కరణ కోసం స్థలం కేటాయింపు విగ్రహ ప్రతిష్టకు అనుమతి పర్మిషన్ కోసం కడప జిల్లా విగ్రహ కమిటీ మెంబర్స్ అయిన జిల్లా పంచాయతీరాజ్ ఎస్ఈజివి శ్రీనివాస రెడ్డికి రాష్ట్ర అధ్యక్షులు యారపురెడ్డి సురేంద్ర రెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ కమిటీ స్టేట్ డైరెక్టర్ పెద్దిరెడ్డి పురు షోత్తం రెడ్డి ఇరువురు కలిసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహవి ష్కరణ పర్మిషన్ కోసం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ప్రొద్దుటూరు డిఈఇఎంఆర్ రెడ్డి పొద్దుటూరు పంచాయతీ రాజ్ కాంట్రాక్టర్ పి. సుబ్బారెడ్డి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాలవ శ్రీలతరెడ్డి నేషనల్ కన్వీనర్ నల్లపురెడ్డి వెంగళరెడ్డి పాల్గొన్నారు.

# 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి



పుల్లంపేట, మేజర్ న్యూస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టియు) మండల కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కార్యాలయం నందు జరిగినది. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు సయ్యద్ సర్దాజ్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి బీ. నరేంద్ర నాథ్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల త్వరగా చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలన్నారు.30 శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలన్నారు. గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టిన పిఆర్‌సి డిఏ బకాయిలను సాధ్యమైనంత త్వరగా చెల్లించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల మనుగడకు గొడ్డలిపెట్టు గా ఉన్నటువంటి జీవో 117ను రద్దు చేసి మంత్రి లోకేష్ తన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం ఏదైనా ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేసే ఏకైక సంఘం ఎస్టియు అన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సర్దాజ్ హుస్సేన్, వీ. సిద్దయ్య, ఆర్థిక కార్యదర్శి యం.శివరాం ప్రసాద్, ఉపాధ్యాయ వాణి జిల్లా నాయకులు ఎం శ్రీనివాసులు పాల్గొన్నారు.

# 450 నిమ్మ చెట్లను నరికి వేత



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట మండలం పోలి గ్రామంలో గత రాత్రి రెండు సంవత్సరాల వయసుగల నిమ్మతోటను దుండగులు నరికివేశారు. భూ వివాదమే చెట్ల నరికివేత కు కారణమని బాధిత రైతు వాపోయారు. ఐదు ఎకరాల్లోని 450 నిమ్మ చెట్లును దుండగులు నరకేసినారు. ఉదయం విషయం తెలుసుకున్న తోట యజమాని మంజుల పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. మంజుల 2015వ సంవత్సరంలో పట్టా భూమిని కొనుగోలు చేసినారు. పోలి గ్రామానికి చెందిన పోలి చంద్రారెడ్డితో మంజులకు భూ వివాదం జరుగుతోంది. దీనిపై బాధితులు పోలి చంద్రా రెడ్డి, కుమారులపై పోలీసులకు ఫిర్యాదు చేసినారు. మన్నూరు రూరల్ పోలీసులు తోటను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట ప్రధాన రహదారి వద్ద మంగళవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనం ఇన్నోవా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు గుర్తుతెలియని యువకులు తీవ్రస్థాయిలో గాయపడ్డారు. ముఖ్యంగా ఈ ప్రమాదం మద్యం మత్తులో జరిగిందా లేక అతివేగంగా వెళుతున్న సందర్భంలో జరిగిందా అన్న కోణంలో స్థానికులు చెప్పలేని స్థితిలో ఉన్నారు. ముఖ్యంగా హైదరాబాదు నుండి తిరుమలకు వెళుతున్న ఇన్నోవా వాహనం వేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు యువకులు పూర్తిస్థాయిలో తీవ్ర గాయాల గురయ్యారని, అయితే వాహనం రోడ్డు పక్కన ఉండే కంపచెట్లు లోకి దూసుకొని పోయిందని స్థానికులు తెలిపారు. అయితే గాయపడ్డ ఇద్దరు యువకులను 108 వాహనం ద్వారా కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# నాగలకట్టలో వెలగని వీధిలైట్లు

### నిర్లక్ష్య వైఖరితో మున్సిపల్ అధికారులు



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని నాగలకట్ట యందు ఉన్న దయానంద స్కూల్ సందులో వీధిలైట్లు వెలగడం లేదని ప్రజలు వాపోతున్నారు. రాత్రిపూట చీకట్లో ముసలి వాళ్లు తిరగడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని మున్సిపల్ అధికారులు వెంటనే చొరవ తీసుకొని వీధిలైట్లను వెలిగేలా బాగు చేయించాలని ప్రజలు కోరారు.

# పశుగ్రాస విత్తనాలు పంపిణీ



కురబలకోట, మేజర్ న్యూస్ : మండలంలోని ముదివేడులోని పశువైద్యశాలలో మంగళవారం గ్రామ రైతులకు సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షులు వై.జి. సురేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. వ్యవ సాయం తర్వాత చాలామంది రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నా రన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతన్నల శ్రేయస్సు కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టారని,ఇందులో భాగంగా సబ్సిడీతో రైతులకు పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఏడాదికి 20వేలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అదనపు మోటార్ల ద్వారా మంచినీటి సరఫరా

### బ్రహ్మం సాగర్ రిజర్వాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారి మఠం వద్ద ఉన్న బ్రహ్మ సాగర్ రిజర్వాయర్‌ను బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే బ్రహ్మంసాగర్ రిజర్వాయర్‌లో నీటిమట్టం డెడ్ స్టోరేజ్‌కి వెళ్ళిపోయింది అన్నారు. అయితే దిగువన ఉన్న నీటిని అదనపు మోటార్ల ద్వారా వెలికి తీసుకొచ్చి అక్కడ నుంచి రెగ్యులర్ మోటార్ల సహాయంతో బద్వేల్‌కి మంచినీటి సరఫరా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా వర్షాభావం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఎవరు కూడా నీటిని నిరుపయోగంగా వదలకుండా జాగ్రత్తలు వహించాలని మున్సిపాలిటీ ప్రజలకు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా నీరు నిరుపయోగం అవుతుంటే వెంటనే మున్సిపాలిటీ కార్యాలయంలో తెలిపి మంచి నీటి సమస్య పరిష్కారం కోసం సహకరించాలన్నారు. అనంతరం బ్రహ్మంసాగర్ వద్ద ఉన్న నీటి సరఫరా శాఖ సిబ్బందితో పరిస్థితులను పరిశీలించి చర్చించారు. కార్యక్రమంలో విశ్వశాంతి పాఠశాల వ్యవస్థాపకులు బొమ్మ కృష్ణారెడ్డి రామచంద్రారెడ్డి బ్రహ్మంగారి మఠానికి చెందిన బద్వేల శ్యామసుందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మానసవీణ పుస్తకావిష్కరణ

కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: జిల్ లావణ్య రచించిన (మానస వీణ మనోగతరాగములు) అనే కవితా సంపుటిని బుధవారం సాయంత్రం 5.30లకు కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆవిష్కరిస్తు న్నట్లు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, సభ నిర్వాహకులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. కార్యక్రమానికి సభాధ్యక్షు లుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ పుత్తాబాలిరెడ్డి, ముఖ్య అతిథిగా, ఆవిష్కర్తగా జమ్మలమడుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు సి నారాయణ రెడ్డి, పుస్తక సమీక్ష రాజంపేట ఎక్స్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సరిగోపుల లక్ష్మీనారాయణ, ఆత్మీయ అతిథులుగా సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామ ప్రసాద్ రెడ్డి, మానస సంస్థల అధినేత కె చిన్నపరెడ్డి, వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు బి గంగాధర్ విచ్చేయనున్నారని తెలిపారు.

# దోమకాటు వ్యాధులపై అవగాహన తప్పనిసరి



వేంపల్లె మేజర్ న్యూస్: దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, బోధకాలు, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారిణి మనోరమ ఆదేశించారు. మంగళవారం మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ఉన్న ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి ఆమె పలు సలహాలు సూచనలు చేశారు. సోమవారం నుంచి బుధవారం వరకు వేక్టర్ కంట్రోల్, శుక్రవారం నుంచి ఆదివారం వరకు డ్రైడే తప్పనిసరిగా పాటించాలన్నారు.కార్యక్రమంలో సబ్ యూనిట్ మలేరియా అధికారి సిద్దయ్య, ఎంపిహెచ్ఇఓలు శంకర్‌రెడ్డి, బాబాఫకృద్దీన్, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్‌వైజర్లు, పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### కల్లూరి విజయ భాస్కర్ రెడ్డి



చెన్నూరు మేజర్ న్యూస్: వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ మెరుగైన వైద్య సేవ లు అందించాలని టిడిపి మండల అధ్యక్షులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్య కేంద్రం సిబ్బందితో డాక్టర్ సతీష్ కుమార్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విజయభాస్కర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటిసారిగా మీతో మాట్లాడ టం జరుగుతుందని ఆసుపత్రికి వచ్చిన రోగులకు మంచి వైద్యాన్ని అందించా లని ఏదో వచ్చాము వెళ్ళామనే కాకుండా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ముఖ్యంగా రాత్రి డ్యూటీలు చేసేవారిపైన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని డ్యూటీకి వచ్చిన వారు డ్యూటీలో లేకుండా ఎక్కడో పడుకుని నిద్రపోవడం లేదా బయటకి పోవడం లాంటివి చేస్తున్నారని వచ్చిన పేషెంట్లు ఎదురుచూసి అక్కడున్న సిబ్బంది ఎవరో ఒకరితో మాత్రలు ఇచ్చి పంపుతున్నారని. ఇక మీదట అలాంటివి జరగకుండా డ్యూటీలో ఉన్నవారు వచ్చే పేషెంట్లకు అందుబాటులో ఉండా లన్నారు. సిబ్బందికి కూడా ఏమైనా సమస్యలు ఉన్న మా ఎమ్మెల్యే కానీ మేము కానీ అందుబాటులో ఉంటామని మీరు కూడా ఆసుపత్రికి వచ్చే పేషంట్లకు అందు బాటులో ఉండాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ డాక్టర్లు, నర్సులు, వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు ఇందిరెడ్డి శివా రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, షబ్బీర్‌హుస్సేన్, ఆకుల ప్రసాద్‌బాబు, ఆటోబాబు, చెన్నయ్య, వార్డు మెంబర్ బాబు పాల్గొన్నారు.

# మానవత్వం లేకుండా ప్రవర్తించడం తగదు

### ఆర్‌సిపి కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



కడప రిమ్స్ మేజర్ న్యూస్: సమాజంలో మనుషు లందరూ సమానులని, దళి తులు గిరిజనులు, వెనకబడిన వర్గాలని తక్కువగా, చుల కనగా చూస్తూ దాడికి పాల్ప డితే ఊచలు లెక్క పెట్టాల్సిం దేనని, రాయలసీమ కమ్యూ నిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు రిమ్స్‌లో చికిత్స పొంద తున్న కదిరి ప్రభాకర్‌ను ఆయన తన అనుచరులతో కలిసి పరామ ర్శించారు. ఈ సందర్భంగా రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం మనుష లందరికి సమాన హక్కులు, సమాన విలువలను కల్పించిందని అయితే కొంతమంది కులం, డబ్బు, పలుకుబడి ఉందన్న అహంకారంతో కళ్ళు నెత్తికెక్కి సాటి మనిషి అన్న ఇంకిత జ్ఞానాన్ని మరిచి రాక్షసుల్లా వ్యవహరించడం దుర్మార్గమన్నారు ప్రభాకర్‌పై వేడి నూనె పోసి దాడి చేసిన గజ్జల వెంకటసుబ్బారెడ్డిని చట్ట పరంగా శిక్షిం చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, విజయ్‌కుమార్, అజయ్ పాల్గొన్నారు

# ఏపీ నుండి కుష్టు వ్యాధిని తరిమికొడదాం

### కుష్టువ్యాధి పోస్టర్ల విడుదలలో డిఎంహెచ్ఓ నాగరాజు



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్ : ఏపీ నుండి కుష్టువ్యాధిని తరిమి కొడదా మని డిఎంహెచ్‌వో నాగరాజు పేర్కొన్నారు. మంగళ వారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధి కారి ఛాంబర్ నందు డిఎం హెచ్‌వో డా॥కె.నాగరాజు ఆధ్వ ర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలనా కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు డిఎం హెచ్‌వో డా॥నాగరాజు మాట్లాడుతూ ఈ కార్య క్రమం ఈనెల 18 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు నిర్వహించబడుతుందని జిల్లాను కుష్టువ్యాధి రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని జాతీయ కుష్టువ్యాధి గుర్తింపు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారని ఇందులో భాగంగా ఆశావర్కర్లు, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరినీ పరీక్షించి ఎవరికైనా కుష్టువ్యాధి వుంటే వారి ఇంట్లో ఎంత మంది వున్నా అందరినీ పరీక్షించాలన్నారు. శరీరం పై రంగుమారిన మచ్చలు, స్పర్శ లేని మచ్చలు, చెవులపై, వీపుపై మచ్చలేని బుడిపెలు, కనుబొమ్మలు, కను రెప్పలు రాలిపోవడం, మూత పడడం, ముక్కుదిబ్బడ, ముక్కునుండి రక్తం కారడం వంటి లక్షణాలు వుంటే అవి కుష్టువ్యాధికి సంకేతాలు అన్నారు. చేతులు, కాళ్ళకు, బొబ్బలు రావడం, వేళ్ళు వంకర్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటే కుష్టు అనుమానిత లక్షణంగా చెప్పవచ్చున్నారు. ఎవరికైనా కుష్టువ్యాధి ఎక్కువగా వుంటే వారికి నెల్లూరులో ఆపరేషన్ చేస్తారని, కుష్టువ్యాధులు వుండే వారికి చెప్పులు, మందులు పంపిణీ చేస్తున్నామని సీజనల్ వ్యాధులు వున్నం దువలన ప్రతి ఒక్కరూ వేడినీరు తాగాలని, ఫ్రిజ్‌లలో పెట్టుకుని ఏదీ తిన కూడదని, వేడివేడిగా తినాలన్నారు. అనంతరం కుష్టువ్యాధి పోస్టర్లను విడు దల చేశారు. సమావేశంలో డా॥ఉమా మహేశ్వర్‌కుమార్, డిఐఓ డా॥రవి బాబు, కుష్టు, ఎయిడ్స్, టిబి నివారణాధికారి భారతి డెమో, ఫిజియో థెరపిస్టు మనోహర్, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగంపై రైడింగ్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పురపాలక సంఘ పరిధి లోని కోనేటి కాల్వ వీధి యందు మున్సిపల్ కమిషనర్ రఘునాధ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ ఎస్ యూపి ప్లాస్టిక్ అమ్మడం గుర్తించారు. మున్సిపల్ కమీష నర్ రఘునాథ్ రెడ్డి దాదాపు 200 కిలోలఎస్‌యూపీ ప్లాస్టిక్, ప్లాస్టిక్ హ్యాండిల్స్ కవర్స్ 100 ప్యాకెట్ల గ్లాస్‌లను సీజ్ చేశారు. ఈ రైడింగ్‌లో శానిటరీ సిబ్బంది, పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిని నిర్మూలించండి





నందలూరు మేజర్ న్యూస్18-7-2024 నుండి 2-8-24 వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా16-7-2024 వ తేదీన మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలకు, మగ వాలంటీర్లకు, ఏఎన్ఎం లకు, ఎం ఎల్ హెచ్ పి లకు మండల వైద్యాధికారి డాక్టర్ డి కార్తీక్ విశ్వ నాథ్ శిక్షణా కార్యక్రమము నిర్వహించిరి. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బొడిపలు, కనుబొమ్మలు, కనురెప్పలపై వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించకపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, కాళ్ల కు చెప్పులు జారిపోవడం, తెలియకుండానే చేతులు కాళ్లలో బొబ్బలు రావడం చేతివేళ్లు, కాలి వేళ్ళు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు కలిగిన వ్యక్తులను ఆశా కార్యకర్తలు మగ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయవలెనని తెలిపిరి. ఈ కుష్టు వ్యాధి కార్యాక్రమంలో నందలూరు మండల ప్రజలు భాగస్వాములై మీ ఇంటి దగ్గరికి వచ్చిన ఆశ కార్యకర్త కానీ, మగ వాలంటీర్ కు సహకరించి వారికి కుష్టు వ్యాధిగ్రస్తులను కనుగొనటలో తోడ్పడవలెనని మండలం మండల వైద్యాధికారి ప్రజలను కోరడమైనది. ఈ శిక్షణా కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటనారా యణ, సూపర్వైజర్ సునీల్ పాల్గొన్నారు.

# సుబ్బ నరసయ్య కుటుంబాన్ని పరామర్శించిన సుగవాసి



నందలూరు మేజర్ న్యూస్ నేతా జీ నగర్‌లో నివాసం ఉంటున్న శుభ నరసయ్య కుటుంబాన్ని సుగ వాసి సుబ్రహ్మణ్యం పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం ఆయన భార్య అమ్మపై పై కొందరు వైకాపా నాయ కులు దాడి చేసిన విషయాలు తెలుసుకున్న సుగవాసి బాధితుల ఇంటికి వెళ్లి పరామ ర్శించి అండగా ఉంటామని ఎవరు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉండే మహిళలు పెద్ద ఎత్తున వచ్చి కొంత మంది దౌర్జన్యాల భరించ లేకుండా వున్నామని సమీపంలోని ఎనుముల పెంపక కేంద్రం మూలంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని తీవ్రదుర్గంధం వెదజల్లు తుందని ఎవరికి చెప్పిన తమకు న్యాయం జరగడం లేదని ప్రశ్నిస్తే మాపై దౌర్జన్యం చేస్తు న్నారని సుగ వాసి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

# కుషల్ పుట్టినరోజు వేడుకలు

### పాల్గొన్న టిడిపి ముక్కా వరలక్ష్మమ్మ



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: అప్పుకుంటపల్లి పంచా యతీ యల్లయ్య పల్లి గ్రామంలో బంధలకుంట మహేష్ శిరీష కుమారుడు కుషల్ మొదటి పుట్టినరోజు వేడుకకు ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ రూపానందరెడ్డి సతీ మణి ముక్కా వరలక్ష్మమ్మ హాజరై కుశల్ని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో బందలకుంట మధు కొత్త సుదర్శన్ పర్ల వెంకటేష్ బత్తిన వేణుగోపాల్ రెడ్డి సింగమాల రాహుల్ రెడ్డి సింగమాల గిరీష్ రెడ్డి డాక్టర్ వేణు ఆన్నెపు మహేష్ పొలసాని కిరణ్ కుమార్ అమృతాల వెంకటేష్ యాదవ్ ఆవుల కుంట సుబ్రమణ్యం దేవ వెంకటేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు

# విందులో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మ వారి సన్నిధిలో మంగళవారం వరుణ్ స్కూల్ చైర్మన్ ఎలిచెర్ల రమణారెడ్డి, నాగ సుబ్బారెడ్డి (బ్రదర్స్) ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న బద్వేలు ఎమ్మెల్సీ డీసి గోవింద రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధ బద్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షుడు వీర నారాయణరెడ్డి వివిధ పార్టీల నాయకులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

### తీరుమార్చుకోకపోతే ఆందోళనలు తప్పవు : ఏఐటియుసి




కలసపాడు మేజర్ న్యూస్ : పూట కూడా గడవని వేతనంతో వెట్టి చాకిరి చేస్తున్న భోజన కార్మి కులను రాజకీయాలతో ముడి పెట్టి , భోజన కార్మికులను ఒత్తిడి తీసు కొచ్చే అధికార పార్టీ నాయకుల తీరు మార్చుకోకపోతే ఆందో ళనలు తప్పవని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు నాసుబ్బారెడ్డి మాట్లా డుతూ గత ప్రభుత్వం మాదిరి బెదిరింపులు మానిపించడాలు ఉండవు అంటూన్న సిఎం చంద్రబాబు మాటలు కింది స్థాయిలో అధికార పార్టీ తెలుగు దేశం నాయకులు అమలుకు నోచుకోవడం లేదన్నారు. చిరు ఉద్యోగు లను, కార్మికులను తొలగిస్తే ఏఐటియుసి అండగా ఉంటుందని వారితో కలిసి ఉద్య మాలకు సన్నద్ధమవుతామని హెచ్చరించారు. గత ప్రభుత్వం చేస్తున్న తప్పి దాలను నేటి పాలక ప్రభుత్వం చేయవద్దని మీపై నమ్మకంతో ప్రజలు మిమ్మల్ని ఆదరించిన నమ్మకాన్ని కొమ్ము చేసుకోవద్దని నాయకులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కలసపాడు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుండి తాసిల్దారు కార్యా లయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించిన అనంతరం తాసిల్దార్ కృష్ణ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. తాసిల్దార్ స్పందించి కార్మికులకు అన్యాయం చేయకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుడిమె సునీల్, మధ్యాహ్న భోజన కార్మికులు సుబ్బయ్య, పీరయ్య, మహా లక్ష్మమ్మ, అది లక్ష్మమ్మ,బిబి, ముంతాజ్ బేగం, పుల్లయ్య,దస్తగిరమ్మ, రాములమ్మ, కళావతి, అరుణ, లక్ష్మీనారాయణ, మండల నాయకులు నారాయణ, మహమ్మద్ భాష, షాహిదా పాల్గొన్నారు

# పేదవారికి ఓ న్యాయము ... ఉన్నవారికి మరో న్యాయమా...

మొదటిపేజీ తరువాయి

## వివక్ష చూపుతున్న తహసిల్దార్ జయన్న
## కాంపౌండ్ గోడను కూల్చివేసిన రెవిన్యూ అధికారులు
## ఎక్కువ విస్తీర్ణంలో కట్టిన గుణార్ధాలు అధికారులకు కనిపించలేదా?





జగనన్న కాలనీలో వసంత్ ప్రతాప్ రెడ్డి ఇల్లు కట్టుకుని రిగ్గు బండి పెట్టుకుని జీవిస్తూ ఉండాడు. గతంలో జగనన్న కాలనీ ఏర్పాటు కోసం ప్రతాప్ రెడ్డి తన రిగ్గు బండితో పని చేసిన 3 లక్షలు రూపాయిలు ఇప్పటికీ అప్పటి ప్రభుత్వం ఇవ్వలేదని ప్రతాప్ రెడ్డి వాపోయరు. కనిపించిన అధికారికారులకు మోరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. కాలనీలో ప్రజలకు కానీ, రోడ్లకు గాని ఎలాంటి అడ్డం లేకుండా తన ఇంటిముందర ఉన్న ఖాళీ జాగాలో పనిముట్లు పెట్టుకోవడానికి గోడ నిర్మించుకోంటుంటే తహసీల్దార్ ధనవంతుల మాటలు విని ఎమి జరిగిందని విచారించ కుండా జేసిబిలతో నా గోడను కూల్చివేశారని బాధితుడు ప్రతాప్ రెడ్డి వాపోయరు. ఇదే కాలనీలో కుణ్ణంగా రెవెనూ అధికారులు పరిశీలిస్తే సుమరుగా ప్రభుత్వం ఇచ్చిన కొలతల కంటే అధికంగా నిర్మించిన ఇల్లు, గునార్ధాలు కనిపిస్తాయని బాధితుడు తెలిపారు. వాటి అన్నింటిని వదిలేసి బండలు కొట్టుకుని జీవిస్తున్న తనపై రెవెన్యూ అధికారులు కక్ష కట్టి గోడను కూల్చివేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. గత 5 సంవత్సరాలు వైసిపి పార్టీలో ఉండి ఎన్నికల ముందు టిడిపిలోకి వచ్చిన వారు వారి పెత్తనం కోసం అధికారులకు చాడీలు చెప్పి అటు అధికారుల దగ్గర, ఇటు నాయకులు దగ్గర మెప్పు పొంది నన్ను బలి చేశారని ప్రతాప్ రెడ్డి వాపోయాడు. ఇదే జగనన్న కాలానీలో అధికారుల అండదండలతో ఒక్కొక్కరికి మూడు నుంచి 5 ఇల్లు ఉన్నాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో 70 శాతం మేర ధనవంతులు కబ్జా చేశారని ఈ విషయంలో రాయచోటి తహసిల్దార్ క్షుణ్ణంగా విచారిస్తే వాస్తవాలు బయటపడతాయని ఆయన వాపోయారు. గత ప్రభుత్వం పేదల కోసం కాలనీలు ఏర్పాటు చేస్తే ఆ కాలనీల్లో అధిక శాతం వరకు ఇల్లు. ధనవంతుల అధీనంలో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ విషయాలు రెవెన్యూ అధికారులకు తెలిసినా కూడా చూసిచూడనట్లు వ్యవహ రిస్తున్నారని తెలిపారు. ఈ జగనన్న కాలనీ ఏర్పాటు కోసం రిగ్గు బండితో పని చేసిన 3 లక్షలు డబ్బులు అధికారులు ఇవ్వకపోగా నా ఇంటి గోడలు కూల్చారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకపోతానని బాధితుడు ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

### అధిక విస్తీర్ణంలో నిర్మించిన గునాదులు అధికారులకు కనపడవా?

రాయచోటి సుండుపల్లె మార్గం మోడల్ స్కూల్ ఎదురుగా ఏర్పాటు అయిన జగనన్న కాలనీలో అధికంగా 3 నుంచి 5 సెంట్ల వరకు ఆక్రమించి గునాదులు వేసిన వారు రెవెన్యూ అధికారులకు కనపడలేదా అని జగనన్న కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి ఆధీనంలో ఉన్న ఇళ్లను ఒక్క సారి రెవెన్యూ అధికారులు పరిశీలించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే కాలనీలో చెన్నముక్కపల్లె గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న బంట్రోతులకు ఎన్ని ఇళ్లు ఉన్నాయో ఒక్క సారి రెవెన్యూ అధికారులు తనిఖీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా రాయచోటి రెవెన్యూ కార్యాల యంలో విఆర్ఎగా పనిచేస్తున్న చంద్రాయుడుకు ఒక ప్లాటు, ఆయన అమ్మ పేరు మీద ఒక ప్లాటు మంజూరు అయినట్లు కాలనీ వాసులు చెబుతున్నారు. అమ్మ, కొడుకుకు వరుసగా ఎవిధంగా లక్కీ డిప్ ద్వారా పట్టాలు వచ్చాయో రెవెన్యూ అధికారులకు ఎరుక.

### ప్రభుత్వ బోరు.. కుళాయి కనెక్షన్ ఒకే ఒక ఇంటికి..

రాయచోటి సుండుపల్లె మార్గం మోడల్ స్కూల్ ఎదురుగా ఏర్పాటు అయిన జగనన్న కాలనీలో గత ప్రభుత్వం ప్రజలకు తాగునీటి కోసం ప్రభుత్వ బోర్లను ఏర్పాటు చేసినది. ఈ బోరు నుంచి పైపు లైన్లు ద్వారా ట్యాంకులకు నీటి సరఫరా అవుతున్నది. ఈ ట్యాంకుల నుంచి ప్రజలు నీటిని తీసుకెళ్లేవారు. కానీ క్రిష్ణారెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ బోరు నుంచి తన ఇంటికి ఒకే ఒక పైపు అమర్చుకున్నారు. ఆ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తే మీకు దిక్కున్నచోట చెప్పుకోండి అని బెదిరిస్తున్నట్లు ఆ ప్రాంత మహిళలు వాపోతున్నారు. తాగునీరు లేక జగనన్న కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా చెన్నముక్కపల్లె గ్రామ పంచాయతీ అధికారులు కానీ,రాయచోటి రెవెన్యూ అధికారులు కానీ చర్యలు తీసుకుని ప్రతి ఇంటికి తాగునీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జగనన్న కాలనీ వాసులు వేడుకుంటున్నారు.

# రైల్వే కోడూరులో పేలనున్న ఐపీ బాంబ్

మొదటిపేజీ తరువాయి

కారణం రైల్వే కోడూరులో బాగా బలిసిన వ్యక్తులలో కొందరు ఇటీవల జరిగిన ఎన్నికలలో భారీగా వైసీపీ తరపున బెట్టింగులు పెట్టడం, వైసిపి దారుణ ఓటమితో భారీగా నష్టపోవడంతో ప్రస్తుతం వారు దుకాణం ఎత్తేసి తమను నమ్మి సహాయం చేసిన వారి నెత్తిన కుచ్చుటోపి పెట్టేందుకు సర్వం సిద్ధం చేశారని వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. తమ హోదా పరపతితో అందిన కాడికి అప్పులు చేయడం, కొందరు వ్యక్తులు హంగామాలు చేసేందుకు భారీగా అప్పులు చేసి ప్రస్తుతం తిప్పలు పడుతూ, బెట్టింగులలో బోల్తా పడి, ప్రస్తుతం పలువురు వ్యక్తుల బోల్తా కొట్టించేందుకు సిద్ధమయ్యారని, గుట్టు చప్పుడు కాకుండా దుకాణం సర్దేందుకు చాప కింద నీరులా అన్ని పనులు పూర్తి చేసుకుంటున్నారని, అతి త్వరలోనే రైల్వే కోడూరులో పేలే ఐపి బాంబుతో అనేకమంది ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. మరి బిల్డప్ బాబాయ్‌ల బాధితులుగా అధికారులు, వ్యాపారస్తులు, సామాన్య ప్రజలు కూడా ఉన్నారని, మరి మీరు బాధితులుగా మిగిలిపోతారు లేక పుట్టి మునగాకు ముందే మేల్కొని ఐపి బాంబులు పెట్టే అవకాశం ఉన్న వ్యక్తుల నుండి బయటపడతారు వేచి చూడాలి.

### చిట్ ఫండ్ కంపెనీలతో పారా హుషార్..

రైల్వే కోడూరు నియోజవర్గంలో ఉన్న చిట్ ఫండ్ కంపెనీలతో జాగ్రత్తగా ఉండాలని, అలాగే భారీగా చిట్టీలు వేసే వ్యక్తుల దగ్గర కూడా అప్రమత్తంగా మెలగాలని, లేకపోతే అతి త్వరలోనే ఇబ్బందులు తప్పవని పలువురు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతానికి అంతా సజావుగా ఉందని మసిపూసి మారేడు కాయ చేస్తున్నారని కానీ అతి త్వరలోనే కొన్ని కంపెనీలు బోర్డు తిప్పే అవకాశాలు ఉన్నట్లు పలువురు హెచ్చరిస్తున్నారు. ఇటీవల కాలంలో రాజంపేటలో చిట్టీల పేరుతో అనేక మందిని ఇబ్బందులు పాలు చేసి బోర్డు తిప్పేసిన చిట్ఫండ్ కంపెనీల మాదిరిగానే రైల్వే కోడూరు నియోజకవర్గం లో కూడా చాప కింద నీరులా ప్రజలను బోల్తా కొట్టించెందుకు కొందరు సిద్ధమైనట్లు సమాచారం. అధికారికంగా, అనధికారికంగా జరుగుతున్న చిట్టిల విషయంలో కూడా ప్రజల జాగ్రత్త వహించాలని పలువురు హెచ్చరిస్తున్నారు.

# దోపిడీకి గురౌతున్న పారిశుద్ధ్య కార్మికులు

## బాస్ నేత పాలకుంట శ్రీనివాసులు



పీలేరు, మేజర్‌న్యూస్ : పీలేరు పట్టణంలోనీ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారికంగా 13 మంది పారిశుధ్య కార్మికులు ఉన్న, 12 మంది విధి నిర్వహణ లో ఉన్నారు అందులో కొంత మంది పారిశుద్ధ్య కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తున్నారని భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు ఆసుపత్రి పర్యవేక్షణ అధికారిపై మండిపడ్డారు. ఈయన నేడు పీలేరులో బాస్ కార్యాలయం నందు పాత్రికేయులతో మాట్లాడుతూ దాదాపు కొన్ని సంవత్సరాల నుంచి పారిశుద్ధ్య కార్మికురాలు జి. అమరావతి పని చేయకుండా కూడా పని చేస్తున్నట్లు చూపి వేతనం దండుకొంటున్న శ్రీకృష్ణ చైతన్య జ్యోతి ఏజెన్సీ లా పారిశుధ్య కార్మికుల సూపర్వైజర్ గా వ్యవహరిస్తున్న జి. శ్రీనివాసులు రెడ్డి అగ్రకులానికి చెందిన వారు కావడంతో అతను ఆసుపత్రి నందు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ తను ఏం చేసినా ఎవరు అడిగే వారు లేరని,ఆసుపత్రి సిబ్బందిని, అధికారులను తన గుప్పెట్లో పెట్టుకుని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిని తన అడ్డాగా మలుచుకొని కొన్ని సంవత్సరాల నుంచి ఆసుపత్రి నందు విధులు నిర్వహించకుండా పనిచేయని కార్మికురాలికి కూడా వేతనం చెల్లిస్తున్న పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారికి ఇది కనపడలేదా అని ఆగ్రహం వీరు వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు పారిశుద్ధ కార్మికుల సిబ్బంది కొరత ఉందని తెలిసిన కూడా అగ్రకులానికి చెందిన జి.అమరావతి విధుల్లో భాగస్వామ్యం చేయకుండా మిగతా కొంత మంది పారిశుద్ధ కార్మికులపైన అధిక పని భారం మోపడం చాలా బాధాకర విషయమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి ఈ సంఘటనపై విచారణ జరిపి దోపిడీకి పాల్పడిన వారి పైన చర్యలు తీసుకొని సంబంధిత పారిశుధ్య కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని లేనియెడల జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్ జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య, ఎర్రబల్లి మల్లికార్జున, పల్లెపోగు హరినాధ, ముల్లంగి గురవయ్య, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో జిల్లాకు ప్రత్యేక స్థానం

## పోలీస్ యంత్రాంగం సమష్టి కృషితోనే సాధ్యం - జిల్లా ఎస్ పి సిద్దార్థ్ కౌశల్



కడప క్రైం మేజర్ న్యూస్: జిల్లాలో ఎలాంటి చిన్న ఘటనలకు తావు లేకుండా సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు పోలీస్ సిబ్బంది సమష్టిగా విధులు నిర్వహించారని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ అభినందించారు. బదిలీ పై వెళుతున్న జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ కు మంగళవారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా పోలీస్ యంత్రాంగం గౌరవ వందనం చేశారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పెరేడ్ పరిశీలన చేశారు. అనంతరం జిల్లా ఎస్.పి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర డి.జి.పి, ఎన్నికల ప్రధానా ధికారి, ఎలక్షన్ కమిషన్, మీడియా, ప్రజలు, రాజకీయ పార్టీలు జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందిం చడం జరిగిందన్నారు. జిల్లాలో తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి హోమ్ గార్డు స్థాయి నుండి ఉన్నతాధికారుల వాకు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఎన్నికల సమయంలో పోలీస్ శాఖకు సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి, జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ వెంకట్రాముడు మాట్లాడుతూ సిద్దార్థ్ కౌశల్ తనదైన శైలిలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షించి ప్రజల మన్ననలు పొందారని ఎన్నికలలో చిన్న ఘటనకు కూడా తావు లేకుండా పక్కా ప్రణాళికతో విజయవంతంగా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా చేశార న్నారు. డైనమిక్ గా విధులు నిర్వహించే అధికారులతో పనిచేయటం చాలా అరుదని, అలంటి అధికారి వద్ద విధులు నిర్వహించే అవకాశం కలిగిందని తెలిపారు.ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో, ఎన్నికల విధుల సమయంలో, సమస్యాత్మక విషయాలను పరిష్కరించే విధానం ఎస్.పి గొప్ప లక్షణమని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని డి ఎస్ పి లు, సి ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట : ఎమ్మెల్యే షాజహాన్ బాషా



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : నిమ్మన పల్లి మండలంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని దిగువమాచి రెడ్డి గారి పల్లె బహిరంగ సమావేశంలో ఎమ్మెల్యే షాజ హాన్ బాషా వెల్లడించారు. రాజం పేట పార్లమెంట్ అధికార ప్రతినిది ఆర్.జే. వెంక టేష్ అధ్యక్షతన జరిగిన కార్య క్రమానికి ముఖ్య అతిథిగా షాజహాన్ బాషా హాజరయ్యారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యేకి ఆహ్వానం పలుకుతూ స్థానిక ఆలయంలో సీనియర్ నాయకులుచెన్నం నాగరాజు ఆధ్వర్యంలో 101 టెంకా యలు కొట్టి మొక్కులు చెల్లించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కాలు వలు, రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పన కృషి చేస్తామని ప్రకటించారు. గ్రామాల్లో ప్రజలంతా ఐక్యంగా ఉండి ఆదర్శంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపడంతోపాటు గ్రామ పంచాయతీ నిధులు,15 ఆర్థిక సంఘం నిధులు ద్వారా రోడ్లు, మురుగునీటి కాలువలు, తాగునీరు, పైపులైన్లు, వీధిదీపాలు, ఓవర్ హెడ్ ట్యాంకులు,అర్హులైన వారికి పెన్షన్లు, సంక్షేమ పథకాలు తోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తా మన్నారు. మదనపల్లి నుండి నిమ్మనపల్లి డబుల్ రోడ్డు పని పూర్తి చేస్తా మని, వెంటనే ఈ మార్గంలో గోతులను పూడ్చడానికి చర్యలు చేపట్టా లని ఆర్ అండ్‌బి అధికారులను ఆదేశిం చారు. అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లా డుతూ ఎమ్మెల్యే నేతృత్వంలో గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకుందా మన్నారు. పలువురు నాయకులు మాట్లా డుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులకు ప్రాధాన్యతనివ్వా లని కోరారు. గడచిన ఐదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి శూన్య మన్నారు. అనంతరం ప్రజలనుండి ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించి, వాటిని పరిష్క రించా లని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ బాలాజీరావు, ఎంపీడిఓ షాలేట్, ఏఓ రమేష్‌బాబు, మండల కమిటీ అధ్యక్షులు రమణ, సీని యర్ నాయకులు నాగరాజు, రాజన్న, రెడ్డెప్పరెడ్డి, రామకృష్ణ, శివకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున, అన్వర్‌బాషా, ఉదయ్ కుమార్, శంకర, వీరభద్ర, రమణ బండ్లపై సర్పంచులు లక్ష్మన్న, శ్రీపతి, సుబ్రహ్మణ్యం జనార్ధన్ రెడ్డి, శేషాద్రి రెడ్డి, భాస్కర్, శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రైతుపై దౌర్జన్యం

వ్యవసాయ సామాగ్రి ధ్వంసం

కోర్టులో ఉన్న భూవివాదం పై జులుం

కోర్టును కూడా లెక్కచేయకుండా ప్రత్యర్థుల దౌర్జన్యం

న్యాయం చేయాలంటున్న రైతు



రాజంపేట, మేజర్ న్యూస్: రాజంపేట మండలం కొత్తపల్లి గ్రామ పొలములో రైతు పోలంలో ప్రత్యర్థుల దౌర్జన్యం చేసి, వ్యవసాయ సామాగ్రిని ధ్వంసం చేశారు. భూమిని జె.సి.బితో చదును చేసి, డ్రిప్ పైపులు ధ్వంసం చేశారు.ఈ ఘటన సర్వే నెం. 357, 358 మరియు 359 నందు వ్యవసాయ భూమి లో జరిగింది. నాలుగు సంవత్సరాలుగా ఈ వివాదం జరుగుతూనే ఉంది. ముందు వైపున బసన బోయిన సుబ్బయ్య,యానదమ్మ భూమి ఉండగా, వారి వెనక వైపు ఉన్న భూమికి సంబంధించి రోడ్డు వివాదం కొనసాగుతోంది. భూమిని అక్రమముగా ఆక్రమించుకొనే క్రమంలో భాగంగా అదే గ్రామానికి చెందిన అతని భార్య వెంకటసుబ్బమ్మ లు వారి అనుచరులు కలిసి గత ఏడాది పోలీసులతో నిర్బంధించి ఆ సమయంలో అక్రమంగా రోడ్డు నిర్మాణం చేసుకున్నట్లు తెలిసింది. అక్కడ సీసీ కెమెరాలు కూడా ధ్వంసం చేశారు. దీనిపై డిఎస్పి చైతన్య చొరవతో వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరిగినది.ఆ కేసులు ఇంకా జరుగుతూ ఉండగానే,ఈభూముల విషయమై సివిల్ వ్యాజ్యలు నడుస్తూ వుండగానే తిరిగి దౌర్జన్యం చేయడంపై బసన బోయిన సుబ్బయ్య, యానదమ్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కోర్టులో ఉన్నందున తాము జోక్యం చేసుకోమని పోలీసులు తెలిపారు. ప్రత్యర్థుల తప్పుడు సమాచారముతో రెవిన్యూ అధికారులు 'పై తెలిపిన సర్వే నెంబర్లలో కొలతలు వేసి, భూముల రూపు రేఖలను మార్చుటకు చర్యలు చేపడుతున్నారని బాధితులు ఆరోపించారు. కోర్టులో దావా నడుస్తుండగా,కోర్టు తీర్పు వచ్చే వరకు ఏ భూమిని సర్వే చేయవద్దని వారు సర్వేయర్ ను అభ్యర్థించారు. సర్వేయర్ వెంకట సుబ్బయ్య నన్ను సర్వే చేయవద్దని చెప్పడానికి మీరు ఎవరు, తహశీల్దార్ ఎవరు, కోర్టు ఎవరు,నేనే తహశీల్దార్ నేనే కోర్టు నేనే అన్ని నాకు కలెక్టర్ నుండి ఆర్డర్లు వచ్చాయి కాబట్టి నేను సర్వే చేస్తానని సమాధానం ఇచ్చినట్లు వారు వాపో యారు. దీనిపై వారు రాజంపేట మండల తాసిల్దార్‌కు వినతి పత్రం అంద జేశారు. మీడియా వివరణ కోరగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈ వివాదం పరిశీలించి నిబంధనల మేరకు నడుచుకుంటామని ఆయన తెలిపారు.

## అధికారులూ ఓసారి ఇటు చూడరూ...!



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల కేంద్రంలో బ్రిటిష్ కాలం నుండి రవాణాకు యోగ్యంగా ఉండే అండర్ బ్రిడ్జిలో భారీగా నీటి నిలువలు చేరుతుండడంతో చుట్టుపక్కల పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలన్న ప్రభుత్వ పౌరసరఫరాలు పొందుకోవాలన్న ప్రభుత్వాసుపత్రికి పాఠశాల కళా శాలకు హాస్టల్ కి వెళ్లాలంటే బ్రిడ్జికుండా వెళ్లే వారని రాను రాను బిర్జు కాస్త పురాతనం కావడంతో అక్కడ అభివృద్ధి పనులు చేపట్టాల్సింది పోయి పున్నాటి వారి పల్లె వద్ద రైల్వే వారు నూతనంగా బ్రిడ్జ్ చేపడుతున్నారని ఎంతోకాలంగా రవాణాకు అనుకూలంగా ఉంటే బ్రిడ్జి పనులను రైల్వే వారు చేపట్టి పూర్తి చేసి ప్రజలకు దారి చూపాలని రైల్వే వారు నిర్మిస్తున్న పున్నటివారిపల్లె వద్ద ఉన్న అండర్ బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలని పురాతన బ్రిడ్జి గుండా వెళ్లాలంటే చిన్నపాటి వర్షాలకి కుంటలను తలపించే విధంగా బ్రిడ్జి కింద నీరు చేరుతుం దని రాకపోకల కొనసాగించాలంటే అసౌకర్యంగా ఉందని గ్రామస్తుల సౌకర్యా ర్థమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పురాతన బ్రిడ్జిని పునర్నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు

## కాకరకాయతో జుట్టు రాలడం నివారించవచ్చు



తొండూరు మేజర్ న్యూస్ ఈ రోజుల్లో ఎంతోమంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం. ఈ క్రమంలో కాకర రసాన్ని ఉపయోగిస్తే ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. దీనికోసం అరకప్పు కాకర రసాన్ని తీసుకొని దానిలో చెంచా కొబ్బరి నూనె కలపాల్ని ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి పట్టించాల్ని మాడుకు కూడా రాసి ఐదు నుంచి పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత ముప్పై నుంచి నలభై నిమిషాల పాటు ఆరనివ్వాల్ని అనంతరం గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాల్ని ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు చేయడం వలన ద్వారా జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుంది.

## ఆంధ్రజట్టు గోల్ కీపర్‌గా తేజేంద్ర



వేంపల్లె మేజర్ న్యూస్: జాతీయ స్థాయిలో జరిగే ఫ్లోర్ బాల్ పోటీకి ఆంధ్రజట్టు గోల్ కీపర్ గా రాచవీటి తేజేంద్ర ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ ఫ్లోర్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి జోషినాధ్ వెల్లడించారు. ఈనెల 18,19,20 తేదీల్లో హర్యా నా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర పాల్గొనున్నట్లు తెలిపారు. తేజేంద్రను పలువురు క్రీడాకారులతో పాటు, అసోసియేషన్ సభ్యులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## ఎవరికి వారే యమునా తీరే!

### అగమ్యగోచరంగా సచివాలయాల పనితీరు?!




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలో గ్రామీ ణ ప్రాంతాలలో సచివాల యాల పనితీరు అగమ్యగోచరంగా తయా రైం దని మండలంలో సామాన్యత ఫిర్యాదుదారులు వినిపిస్తు న్నారు. సిబ్బంది టైంకు రాకుండా వారి ఇష్టానుసారంగా పనితీరు ఘోరంగా ఉందని, సచివాలయా లకు వెళ్లేవారు ఎన్నో ఆటంకాలను ఎదురవుతున్నాయని విమర్శ లు గుప్పిస్తు న్నారు. ముఖ్యంగా ఎప్పుడు వెళ్ళినా కార్యాలయాల్లో క్యాం పులు ఉన్నాయని ఎమ్మార్వో ఆఫీసులకు వెళుతున్నామని ఇటువంటి కబుర్లు అక్క డున్న సిబ్బంది వినియోగదారులకు తెలపడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ఎంతో కష్టంగా సచివాలయానికి చేరు కున్న వినియోగ దారులు అక్కడికి వెళితే సమాధానం చెప్పేవారు కరువవుతున్నారని వినియోగ దారులు ఆరోపి స్తు న్నారు. సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది సెలవులు పెట్టకుండా ఒంటిగంట తర్వాత సంతకం పెట్టడం జరుగుతున్నదని విమర్శ లున్నాయి. విద్యా సంవత్సరం మొదలు కావడంతో ఎంతోమంది వారి వారి పిల్లల సర్టిఫికెట్లకు పోతే ఎటువంటి సమాధానం కొన్ని సచివాలయాల్లో దొరక దం లేదని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సచివాలయాలపై పటిష్ట పర్య వేక్షణ పెడితే తప్పక ఎంతో మంది డుమ్మా కొట్టే డ్యూటీ వీరులు దొరికి పోయిన పరిస్థితులు మెండుగా ఉన్నాయి.

## శ్రీ సౌమ్యనాథున్ని దర్శించుకున్న సుగవాసి

### తెలుగు తమ్ముళ్ళ ఆధ్వర్యంలో సత్కారం



నందలూరు మేజర్ న్యూస్ నందలూరులో ప్రసిద్ధిగాంచిన శ్రీ సౌమ్య నాథ స్వామిని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగువాసి సుబ్ర మణ్యం దర్శించుకున్నారు. ఆయ నకు ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసా దాలు అందుకున్నారు అనంతరం అన్నదాన సత్రంలో అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నందలూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్య నారాయణ నందలూరు సర్పంచ్ మోడపోతుల రాములు సుగు వాసి సుబ్రహ్మ ణ్యంను ఘనంగా సత్కరించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బ రాయుడు మాజీ సర్పంచ్ గంటా వాసు శ్రీ సౌమ్యనాథ స్వామి అన్నదాన ట్రస్ట్ కోశాధికారి చక్రాల రామసుబ్బన్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య తెలుగు యువత రాష్ట్ర నాయకులు యేద్దల విజయ సాగర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జిల్లా మాజీ వక్ఫ్‌బోర్డ్ కార్యదర్శి సయ్యద్ తెలుగుదేశం నాయ కులు మౌలా నాగేంద్ర పవన్‌కళ్యాణ్ మట్టి బాబు కానాకుర్తి వెంకటయ్య చా మంచి పెంచలయ్య సుబ్బపూనరసయ్య భాష తుమ్మాది శివకుమార్ శివ నరసింహులు గంగాధర్ సురేష్ పాల్గొన్నారు.

# వీధి కుక్కల వీరంగం

### భయం భ్రాంతులకు గురవుతున్న ప్రజలు



మైలవరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తలమంచి పట్టణం మెయిన్ రోడ్డులో కుక్కల బెండద ఎక్కువగా వుంది. వీధుల్లో కుక్కలు కనిపిస్తే పెద్దగా పట్టించుకునే వారు కాదు. ప్రస్తుతం కుక్కలు కనిపిస్తే చాలు జనాలు భయాందోళనకు గురవుతున్నారు. గతంలో అక్కడ ఒకటి ఇక్కడ ఒకటి కుక్కలు కనిపించేది. ప్రస్తుతం అందుకు విరుద్ధంగా గుంపులు గుంపులుగా కుక్కలు కనిపిస్తుండడంతో అవి ఎక్కడ కరుస్తాయోనన్న భావనలో ప్రజలు భయపడుతున్నారు. సాధారణంగా ద్విచక్ర వాహన దారులు కుక్కల గుంపుల పక్కన నుండి కూడా వెళ్లడానికి భయపడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అడవి జంతువులను వేటాడి చంపిన యువకుడు అరెస్టు

మొదటిపేజీ తరువాయి

వడ్డేపల్లికు చెందిన బత్తల చిరంజీవి అనే యువకుడు పెంపుడు కుక్కలతో సమీపంలోని కొండల్లోకి వెళ్లి, అడవి జంతువులను వేటాడి, వాటిని చంపి, లైకుల కోసం ఇంస్టాగ్రామ్ లో పోస్టులు చేయడం అలవాటుగా మార్చుకున్నాడు. అతను చేసే వీడియోలు వైరల్ గా మారి తెలంగాణ రాష్ట్రానికి చెందిన జంతు ప్రేమికుల దృష్టికి జంతువులను హింసించే వీడియోలు చేరాయి. ఈ విషయాన్ని వెంటనే జంతు ప్రేమికులు సీరియస్ గా తీసుకొని కడప జిల్లా డీఎఫ్ఓకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఆయన వేంపల్లె ఫారెస్ట్ అధికారులకు సమాచారమిచ్చి అతని అరెస్టు చేయవలసిందిగా ఆదేశాలు అందించారు. వేంపల్లె ఫారెస్ట్ అధికారి పి. బాలసుబ్రమణ్యం తన సిబ్బందితో వెళ్లి బత్తల చిరంజీవిని గాలివీడు మండలం, వడ్డేపల్లిలో అరెస్టు చేసినట్లు మీడియాకు వెల్లడించారు. ఎవరైనా జంతువులను చంపడం, హింసించడం చట్ట రిత్యా నేరమని ఆయన హెచ్చరించారు. అయితే ఆ యువకుని వివరణ కోరగా లైకుల కోసమే ఇంస్టాగ్రామ్‌లో పోస్టు చేసే వారిని చెప్పాడు. తనకు మరే ఉద్దేశం లేదని తెలిపారు.

## దళిత ప్రభాకర్‌కు న్యాయం చేయాలి



కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (రిమ్స్)లో చికిత్స పొందున్న బాధితుడు పెన్న పేరూరు కదిరి ప్రభాకర్ ను ఏపీ రాష్ట్ర మాల జాకట విజయ్ శేఖర్ మంగళవారం పరామ ర్శించారు తమ సంఘం ప్రభాకర్ కుటుంబా నికి అండగా ఉంటుందని చెప్పారు అనంతరం కడప రిమ్స్ సూపర్డెంట్ ని కలిసి కాలిన గాయాలతో ఉన్న ప్రభాకర్ కు మెరుగైన వైద్యం అందించాలని జాగ్రత్తగాచూడా లనికోరారు .అనంతరం కడప కలెక్టరేట్ కి వెళ్లి జిల్లా జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ని కలిసి వారికీ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించి ఒంటిమిట్ట కేసు విషయమై చర్చించి ప్రభాకర్ మీద చేసిన వారి పై చర్యలు తీసుకోవా లని కోరారు ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు ఇందులో రాయలసీమ అధ్యక్షులు ఇల్లూరి సురేష్, కడప జిల్లా అధ్యక్షులు జేష్టాది భాస్కర, జిల్లా యూత్ అధ్యక్షులు జాకట దినేష్, నగర అధ్యక్షులు చెంచుల డేవిడ్ సత్యరాజ్, జిల్లా కార్యదర్శి పాలెం సంజీవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పదిటి శ్రీనివాసులు, ప్రొద్దుటూరు ఉపాధ్యక్షులు ఆకుమల పురుషోత్తం, జమ్మలమడుగు నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దీపక్, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి చిత్రపటాలు అందజేత



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట మండల జనసేన పార్టీ నాయకుడు చెంగారి. శివప్రసాద్ మంగళవారం ఒంటిమిట్టలోని కార్యాలయ సిబ్బందికి ఉపముఖ్యమంత్రి చిత్ర పటాలను అందజేయడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలోని మండల విస్తరణ అధికారి కుమార్ రంగయ్యకు సచివాలయ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ మల్లేష్కు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల. పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఆయన చేరవేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు మాట్లాడుతూ క్షేత్రస్థాయి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మండలాల్లోని కార్యాలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల. పవన్ కళ్యాణ్ చిత్రపటాలను కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని అన్నాడు. అదే విధంగా కార్యాలయ సిబ్బంది మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజా పరిపాలన చేయాలని సిబ్బందిని కోరడం జరిగింది. ఉపముఖ్యమంత్రి చిత్రపటాలను అందజేసినందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, మహేష్, కృష్ణ,సాయి, ఆది కుమార్ ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లింగాలలో పీర్ల పండగ ఊరేగింపు



లింగాల మేజర్‌న్యూస్ : స్థానిక లింగాల మండలం లోని దిగువ లింగాల గ్రామంలో మంగళవారం పీర్ల పండగ అంగరంగ వైభవంగా సాగింది. జూలు వాకరు స్వామిని ఆ గ్రామంలో గా గ్రామంలో ఊరేగించారు. ఆ గ్రామంలో పూర్వం నుండి ఆనవాయితి ప్రకారం గ్రామంలోని కొమ్మద్ది కుటుంబీకుల స్వగృహాలలో నుంచి తయారై మధ్యాహ్న సమయంలో ఊరేగింపుగా పీర్ల చావిడికి రావడం ఇక్కడ ప్రత్యేకత. అని అగ్రామస్థులు అన్నారు.ప్రతి సంవత్సరం లాగానే ఇక్కడ ఈ కుటుంబీకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనవాయితీ క్రమంలో ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామి వారికి పానకాలు, చక్కెర చదివించి మొక్కులు తీర్చుకుంటారు అనంతరం ప్రజలు ఆ చక్కెరను స్వామివారి ప్రసాదంగా భావించి తింటారు.ఈ కార్యక్రమంలో లింగాల గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గర్భవతులకు ఉచిత స్కానింగ్ పరీక్షలు



లింగాల మేజర్‌న్యూస్ : లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పిహెసి నందు గైనకాలజిస్ట్ డాక్టర్ శరణ్య, 19 మంది హైరిస్క్ గర్భవతులకు ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష గర్భం లోని పిండం పెరుగుదల, ఆరోగ్య స్థితిగతులను అధ్యయనం చేయడానికి ఉపయోగపడుతుందని డాక్టర్లు అన్నారు. అలాగే తద్వారా గర్భవతికి మందులు గాని ఇతర ఆరోగ్య సేవలను సకాలంలో అందించడానికి వీలు కలుగుతుంది. ఈ ప్రక్రియ ప్రతి నెల 9 లేదా 10 వ తేదీ లలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ జరుగుతుంది వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్ డిప్యూటీ డీమ్&హెఓ డాక్టర్. ఖాజా మొయినుద్దీన్ పర్యవేక్షణ చేశారు. పీహెచ్ మెడికల్‌ఆఫీసర్ డాక్టర్. కళ్యాణ్ దినకర్, సి హె ఓ కే శివరామ్, సూపర్ వైజర్ హసియాబేగం, యంఎల్‌హెపిలు, ఏన్‌మ్‌లు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

మొదటిపేజీ తరువాయి

వారి అడుగుజాడల్లో ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ రాజంపేట పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రతి టిడిపి కార్యకర్తకు అండగా ఉంటామని, ఎట్టి పరిస్థితుల్లోనూ కార్యకర్తలను గౌరవిస్తూ వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన తెలియజేశారు. 40 ఏళ్లుగా కార్యకర్తలు నమ్ముకుని పార్టీ నడుస్తుందని, ఎన్నో విజయాలు కార్యకర్తల వల్లే లభించాయని, సామాన్య కార్యకర్తలను కూడా గొప్ప నాయకులుగా తీర్చిదిద్దిన టిడిపి పార్టీ ప్రస్తుతం దేశంలోనే తిరుగులేని శక్తిగా ఎదిగిందని, మరి అలాంటి ఘనత టిడిపికి దక్కిందంటే అది కేవలం నిజమైన కార్యకర్తలు కష్టపడి పనిచేసినందు వల్లే సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా కార్యకర్తలు, నాయకులను కలుపుకొని పోయి రాజంపేట పార్లమెంటులో టిడిపిని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. టిడిపి అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారమే పనిచేస్తామని, ముఖ్యమంత్రి దృష్టిలో కార్యకర్తే ప్రధానమని, కావున తన దృష్టిలో కూడా కార్యకర్తకే ప్రాధాన్యత ఉంటుందని, కష్టపడిన నాయకులు కార్యకర్తల సంక్షేమం తన బాధ్యతని, 24 గంటలు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా అందుబాటులో ఉంటానని ఆయన తెలియజేశారు. కావున ప్రతి కార్యకర్త ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. వైకాపా పాలనలో ఇబ్బందులు పడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని, తప్పుడు కేసులు తొలగించేందుకు కృషి చేస్తామని, కార్యకర్తను ఇబ్బంది పెట్టే ఎవరిని ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

## లంకమల అభయారణ్యంలో కూంబింగ్

మొదటిపేజీ తరువాయి

సిద్ధవటం, మేజర్‌న్యూస్ : లంకమల అభయారణ్యంలోని సిద్ధవటం రేంజ్, సిద్ధవటం బీట్ నందు సమస్యాత్మక ప్రదేశాలలో సోమవారం నిర్వహించిన కూంబింగ్ లో 18 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామని స్మగ్లర్లు పరారీ అయినట్లు రేంజర్ కళావతి తెలిపారు. రేంజర్ మాట్లాడుతూ కడప జిల్లా అటవీ శాఖాధికారి పి. వి సందీప్ రెడ్డి ఆదేశాల మేరకు సిద్ధవటం ఫారెస్ట్ ఫోర్స్ స్పెషల్ టీమ్స్ గా ఏర్పడి కూంబింగ్ నిర్వహించామన్నారు. సిద్ధవటం రేంజర్ కళావతి ఆధ్వర్యంలో గొల్లపల్లి డిప్యూటీ రేంజర్ ఓబులేసు, సిద్ధవటం ఇన్‌చార్జ్ ఫారెస్ట్ బీటు అధికారి పెంచల్ రెడ్డి, సిద్ధవటం అసిస్టెంట్ బీటు అధికారి హైమవతి దేవి, బేస్క్యాంప్ సిబ్బంది, పోటెక్షన్ వాచేర్స్ తో కూడిన స్పెషల్ టీం సిద్ధవటం రేంజ్ లోని సిద్ధవటం బీట్ నందు సమస్యాత్మక ప్రదేశాలలో కూంబింగ్ నిర్వహిస్తుండగా కొంతమంది ఎర్రచందనం చెట్లను నరుకుతూ కనిపించారన్నారు. వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా, దుంగలను అక్కడే వదిలేసి పారిపోయారన్నారు. మొత్తం 18 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, స్మగ్లర్ల కోసం స్పెషల్ టీమ్స్ గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు.

## గల్ఫ్ బాధితుడికి టిడిపి ఎన్ఆర్ఐ లోకేష్ కొణిదెల బాసట

### కుటుంబ సభ్యులకు రూ.25 వేలు ఆర్థిక సాయం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : బ్రతుకుదెరువు కోసం కువైట్ దేశానికి వెళ్లి అక్కడ ఇబ్బందులు పడుతున్న పీలేరు నియోజకవర్గం,చింతపర్తికి చెందిన ఓ వ్యక్తికి టిడిపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు లోకేష్ కొణిదెల బాసటగా నిలిచారు. సోమవారం బాధితుడు భార్య శంకరమ్మ, కుమార్తెలు వెన్నెల, వనితలకు రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా లోకేష్ కొణిదెల మాట్లాడుతూ బాధితుడి కుటుంబ సభ్యులు పంపిన వీడియోతో మంత్రి నారా లోకేష్ చలించిపోయారన్నారు. బాధితుడిని కువైట్ నుంచి రప్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో తాను తనవంతు సాయంగా బాధితుడు కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడడం జరిగిందన్నారు.ప్రజాసేవా కార్యక్రమాల్లో టిడిపి ఎన్నారై విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.

# దొంగలు బాబోయ్ దొంగలు

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందులలోనీ చెన్నారెడ్డి కాలనీలో చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే పులివెందులలోని విశ్వనాథ రెడ్డి అనే టీచర్ ఇంట్లో దొంగలుపడి 10 తులాల బంగారు, నగదు దొంగలు దోచుకు వెళ్లడం జరిగింది. ఇటీవల వీరు కడపకు వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సంగతిని పసిగట్టిన దొంగలు ఇంటి తలుపులకు ఉన్న తాళాలు పగులకొట్టి దోచుకుని వెళ్లారని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎస్‌యుపి ప్లాస్టిక్‌పై కోనేటి కాలువ వీధిలో రైడింగ్



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పురపాలక సంఘ పరిధిలోని కోనేటి కాల్వ వీధి యందు మున్సిపల్ కమీషనర్ రఘునాధ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈఎస్‌యూపి ప్లాస్టిక్ అమ్మడం గుర్తించారు. మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి దాదాపు 200 కేజీల ఎస్ యూపీ ప్లాస్టిక్, ప్లాస్టిక్ హ్యాండిల్స్ కవర్స్ మరియు 100 ప్యాకెట్ల గ్లాస్ ల ను సీజ్ చేశారు. ఈ రైడింగ్‌లో శానిటరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి. రైతు సంఘం ఆధ్వర్యంలో ఏ.ఓ లక్ష్మీ ప్రసన్నకు రైతాంగ సమస్యల పరిష్కారానికి వినతి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : నూతన ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సాగు సాయం రూ. 20వేలను వెంటనే రైతన్న ఖాతాల్లో జమ చేయవలెనని, తెలంగాణ ప్రభుత్వం సాగు సహాయం కింద ఎకరానికి రూ.15 వేలు అందజేస్తున్నదని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఎకరానికి రూ.15000లు సాగు సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఖరీఫ్ ప్రారంభమైనందున కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ఎంఆర్‌పి ధరలకే అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. రైతులకు మూడు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందించాలని, ఐదు లక్షల వరకు పావలా వడ్డీకే రుణాలు అందజేయాలి. 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను రైతులకు అందజేయాలి మెట్ట రైతులకు పది ఎకరాల వరకు 90 శాతం సబ్సిడీపై డ్రిప్పును అందజేయాలి 90 శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాల ను అదేవిధంగా విత్తనం వడ్లను రైతులకు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వైయస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు వ్యవసాయం అన్న రైతుల అన్న చులకనని గత 14 సంవత్సరాల పాలనను గమనిస్తే అర్థమవుతుందన్నారు. ఆ చెడ్డ పేరును చెరిపేసుకోవాలంటే వ్యవసాయానికి పెద్దపీట వేయవలెనని చేసిన ప్రతి వాగ్దానం నెరవేర్చవలెనని ప్రాజెక్టుల నిర్మాణానికి అదేవిధంగా పంట కాలువల నిర్మాణానికి, నిర్వాసితులైన వారికి పునరావాసం కల్పించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని లేనిపక్షంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య, జిల్లా సమితి సభ్యులు గోశెట్టి రామ్మూర్తి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మైదుకూరు నియోజకవర్గ, మైదుకూరు మండల కమిటీ నాయకులు ఎన్ సుబ్బారెడ్డి, కత్తి నాగిరెడ్డి, కొమ్మినేని చెన్నయ్య, కొట్టే రామ్మోహన్, కొమ్మినేని లక్ష్మయ్య, ధన పాల నారపు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# నిందితున్ని అరెస్టు చేసిన పోలీసులు



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు గ్రామంలో తన ఇంటి వద్ద చిల్లర దుకాణం పెట్టుకుని నివసిస్తున్న గజ్జల. వెంకటసుబ్బారెడ్డి(35) ఈనెల 12తేదీన సదరు గ్రామం హరిజనవాడకు చెందిన కదిరి.ప్రభాకర్ సుబ్బారెడ్డి ఇంటి అరుగు మీద కుర్చున్న కారణం చేత కదిరి ప్రభాకర్‌ను కులం పేరుతో దూషించి కట్టెతో గాయపరిచి సలసల కాగే నూనె ఒంటిపై పోసిన నేపథ్యంలో ప్రభాకర్ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబీకులు డీఎస్పీ సుధాకర్‌కు ఫిర్యాదు చేయగా నిందితునిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయగా డి.ఎస్.పి ఆదేశాల ప్రకారం మంగళవారం నిందితుడైన వెంకటసుబ్బారెడ్డి శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ వేదిక పరిసరాల్లో ఉన్నట్లు సమాచారం అందగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తమ రాజు, సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు తన సిబ్బందితో ఆ ప్రాంతంలోకి వెళ్లి నిందితున్ని అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం కడప జిల్లా జడ్జి ఎదుట హాజరపరచడం జరిగింది. అనంతరం జడ్జి పూర్వ ఫలాలు పరిశీలించి ముద్దాయిని ఈనెల 30వ తేదీ వరకు జ్యూడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి



పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణంలోని వైయస్సార్ సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని నేషనల్ హైవే పనులు చేస్తున్న క్యాంపర్ ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామానికి చెందిన మేకల రామకృష్ణయ్య 55 సంవత్సరాలు మృతి చెందాడు. లింగాల మండలం లో పట్నూతల గ్రామానికి చెందిన చక్క కృష్ణయ్య 51 సం॥ మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు చెక్క కృష్ణయ్య కుమారుడు మంగళవారం ఉదయం పాముకాటుకు గురి కావడంతో పులివెందుల పట్టణంలోని వైయస్సార్ సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం చికిత్స కోసం వెళ్లడం జరిగింది. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఆస్పత్రిలో రెండు రోజులు ఉండవలెనని చెప్పడంతో ఆసుపత్రిలోనే ఉండడంతో సాయంత్రం భోజనం తీసుకువెళ్లేందుకు పులివెందుల పట్టణానికి వచ్చి తిరిగి ఆసుపత్రికి వెళుతుండగా మార్గమధ్యలో కడప నుండి వస్తున్న క్యాంపర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అక్కడికక్కడే వారిద్దరూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోవడంతో అక్కడ విషాదఛాయలు అలుముకున్నాయి. వెంటనే పోలీసులు సంఘటన స్థలం చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.



# ఓబులవారిపల్లి మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులు



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: ఓబులవారిపల్లె మండల కేంద్రంలో గ్రంధాలయం సమీపంలో గ్రామ వీధుల్లో ఉన్న చెత్త దిబ్బలను ఓబులవారిపల్లి పంచాయతీ సెక్రెటరీ భారతి మనుషులతో డాక్టర్ తెచ్చి చెత్త కేంద్రాని తరలించి బ్లీచింగ్ కొట్టించారు అనంతరం ఓబులవారిపల్లె నివాసులను ఉద్దేశించి పంచాయతీ సెక్రెటరీ భారతి మాట్లాడుతూ జనవాసాల మధ్య ఎవరు చెత్త దిబ్బలు వేయరాదని నివాసాల మధ్య చెత్త వేయడం ద్వారా విష పూరితమైన దోమలు పెరిగి పెద్దమవుతాయని ఎక్కడ నీటినిలు ఎక్కువగా మురుగునీరు ఉన్న ప్రదేశాలలో హాని కలిగించే దోమలు పెరుగుతాయని ఎన్నిసార్లు హెచ్చరించినప్పటికీ చెత్త మళ్ళీ వేస్తున్నారని ఇకమీదట జనావాసాల మధ్య ఎవరు చెత్త వేసిన తప్పనిసరి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

# శ్రీ భాగవత పట్టణ శ్రావణ యజ్ఞం

### 9 రోజులపాటు ఆలయంలో అన్నదానాలు
### శ్రీ విజయ దుర్గ దేవి ఆలయ వ్యవస్థాపికుడు గడికోట సుబ్బారెడ్డి



వల్లూరు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అక్షింతల ఓబయపల్లి గ్రామం మెయిన్ రోడ్డు నందు ఉన్న శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గాదేవి ఆలయం నందు 9 రోజులపాటు శ్రీ భాగవత పట్టణ శ్రావణ యజ్ఞం నిర్వహించామని ఆలయ వ్యవస్థాపకుడు చైర్మన్ గడికోట సుబ్బారెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన ఇచ్చిన వివరాల మేరకు వల్లూరు మండలంలో ప్రజలంతా బాగుండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని, పంటలు పండి రైతులు బాగుండాలని అందరికోసం శ్రీశ్రీశ్రీ విజయ కనకదుర్గ దేవి ఆలయంలో భాగవత భక్త సమాజం వారి చేత 9వ తారీకు నుంచి 15వ తేదీ తొమ్మిది రోజులపాటు శ్రీ భాగవత పఠణ శ్రావణ యజ్ఞం నిర్వహించామని అన్నారు, ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి గణపతి పూజ భగవద్గీత పారాయణం, శ్రీ విజయ కనకదుర్గా దేవి, శివుడు , శ్రీ వెంకట నాద కాలచక్ర , విశ్వరూపము శ్రీల క్షేత్ర మాత పంచముఖ ఆంజనేయస్వామి, శనేశ్వర స్వామి మూర్తులకు పంచామృత అభిషేక పాదశోపచార పూజ నిర్వహించారు, అనంతరం అక్షింతల ఓబాయపల్లిలో ఊరేగింపు నిర్వహించారు, వల్లూరు మండలంలోని ప్రజలు, జిల్లా నలుమూలల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందారు, భక్తులకు ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం రాత్రి మూడు పూటలా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్స్ లక్ష్మిరెడ్డి, ఉత్తమ రెడ్డి, గంగిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి లు గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఘనంగా మొహరం పండగ వేడుకలు



కమలాపురం, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధిలోని కె.అప్పాయపల్లె, సి. గోపులాపురం గ్రామాలలో మొహర్రం పండుగను పురస్కరించుకుని మంగళ వారం తెల్లవారు జామున పీర్లను భక్తి శ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు, దాదాపు వారం రోజులు క్రితం పట్టణంలోని కుళాయి స్వామి దర్గా, బీడీ కాలనీ, అప్పాయపల్లె, సి.గోపులాపురం, పెద్దచెప్పలి, చిన్న చెప్పలి, విభరాపురం తదితర గ్రామాలలో వెలసిన పీర్ల మకాన్లు, దర్గాలలో పీర్లు కొలువు దీరారు, మొహర్రం పండుగను పురస్కరించుకుని ఇమాం హుసేన్, హుసేన్తో పాటు పలు పీర్లను గ్రామాల్లో వైభవంగా ఊరేగిస్తామని నిర్వాహకులు తెలిపారు, కాగా అప్పాయపల్లె, సి.గోపులాపురం గ్రామాల్లో మంగళవారం తెల్లవారు జామున పీర్లను వైభవంగా ఊరేగించారు, సి.గోపులాపురంలో దాతలైన ఎస్కే బాషా, రమణారెడ్డి, బాబా ఫకృద్దీన్ సహకారంతో ఊరేగింపు అనంతరం అన్నదానం నిర్వహించారు, విభరాపురం, కమలాపురం తదితర గ్రామాలలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారు జామున వరకు పీర్ల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, హిందు ముస్లింలు కలసి చేసుకునే పండుగల్లో మొహర్రం ఒకటి కాగా సమీప గ్రామాలకు చెందిన ప్రజలు పీర్ల చావిడి, దర్గాల వద్దకు చేరుకుని పీర్లను దర్శించుకుని ప్రత్యేక ఫాతెహా నిర్వహించారు, చక్కెర పంచి పెట్టారు.

## ఫైనల్‌కు చేరుకున్న ఆంధ్ర జట్టు

**తమిళనాడుజట్టు2... ఆంధ్ర జట్టు6స్కోర్‌తో విజయం**

**నేడు ఫైనల్ మ్యాచ్ ఆంధ్ర... కర్ణాటక**



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందులలో జరుగుతున్న జూనియర్ బాలురు, బాలికల సౌత్ జోన్ నేషనల్ ఛాంపియన్షిప్ 24హాకీ విభాగంలో మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు జట్లు తలపడగా ఆంధ్ర ప్రదేశ్ బాలికలు తమిళనాడు బాలికలపై 6 గోల్స్‌తో ఘనవిజయాన్ని సాధించారు. తమిళనాడుజట్టు 2 గోల్స్ తో సరిపెట్టుకొని వెన్ను తిరిగారు. దీంతో తమిళనాడు జట్టును ఆంధ్ర జట్టు దుమ్ము రేపింది. దీంతో ఆంధ్ర జట్టు ఫైనల్ కు చేరుకుంది. ఈ మ్యాచ్లు చూసేందుకు పట్టణంలోని ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆంధ్ర జట్టు బాలికలు వేస్తున్న గోల్స్ చూసి కేరింతలు కొడుతూ విజిల్స్ వేస్తూ వారిని మరింత ఉత్సాహపరిచారు.నేడు కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ ఫైనల్‌లో తలపడనున్నాయి.

## ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పరామర్శ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం తంబాబా వివీధికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ నీటి సంఘం ప్రెసిడెంట్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ధనిశెట్టి ఓబయ్య భార్య ఈనెల13వ తేదీ శనివారం గుండె నొప్పితో చనిపోవడం జరిగింది. ఆరోజు ఎమ్మెల్సీ అందుబాటులో లేకపోవడం వల్ల విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మంగళవారం ఓబయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాలా ఆదుకుంటామని మనోధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీఎం భాష, మాజీ ఉప సర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, జెకె, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాలో ప్రజలందరికీ ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఇసుక పాలసీ అమలు కోసం జిల్లాలో ఉన్న చెయ్యేరు, బహుద, మాండవ్య, తదితర నదులలో ఇసుక పాయింట్లను గుర్తించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక నిల్వాలపై కఠిన చర్యలు తీసుకొని ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గనులు, రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఉచిత ఇసుక పాలసీ వల్ల భవన నిర్మాణ కార్మికులకు, ప్రభుత్వం నిర్మించే భవనాలకు, ఇళ్లకు, ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్డీఓ మోహన్ రావు, జిల్లా మైన్స్ శాఖ అధికారి రవి ప్రసాద్, డిపిఓ ధనలక్ష్మి, నీటి వనరుల శాఖ ఈఈ భరత్, ఆర్టీవో భరత్ చవాన్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ. ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు

**ఆర్డీఓ చంద్రమోహన్**



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం లోని నల్లాయ పల్లె గ్రామ పొలం నందు రోజురోజుకు భూ ఆక్రమణలు శృతి మించి పోతున్నాయని ఇది ఇలానే కొనసాగితే వారిపై పోలీస్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని బద్వేలు ఆర్డీఓ ఏ. చంద్రమోహన్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం నల్లాయిపల్లె గ్రామం పొలం నందు భూ ఆక్రమణకు గురైన భూములను ఆయన స్వయంగా స్థానిక రెవిన్యూ సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ఆక్రమణదారులతో మాట్లాడుతూ ఎవరికైతే డీకేటీ పట్టా రికార్డులు సక్రమంగా ఉన్నాయో వారు మాత్రమే భూమి పండించుకుని అనుభవించెందుకు అర్హులని ఇతరులు , నకిలీ పట్టాల పేర్లతో ఆక్రమణలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూముల్లో అమ్మకాలు కొనుగోలు చెల్లవని ఇలాంటి వాటిని ప్రభుత్వం అనుమతించదని నిజమైన పట్టాదారులు మాత్రమే పంటలు సాగు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆక్రమణకు గురైన భూములను వెంటనే రెవిన్యూ శాఖ తరపున ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి సర్వే చేస్తామని నిజమైన అర్హులను గుర్తించి న్యాయం చేస్తామని ఆయన వెల్లడించారు. భూ అక్రమణ ఎన్ని ఎకరాలలో జరిగిందో వాటిని గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని అదేవిధంగా ఆక్రమణదారులపై పోలీస్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై కేసి రాజును ఆదేశించారు పేదలకు జీవనోపాధిగా ప్రభుత్వం కల్పించిన ఈ భూములను పట్టాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆక్రమణదారులు ఎవరైనా ప్రభుత్వ భూములు నందు అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్లు యంత్రాలుతో చదును చేసి దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని చూస్తే దాని పర్యవసనాలు ఏంటో రెవెన్యూ శాఖ నుండి చేసి చూపిస్తామని ఆయన ఆక్రమణదారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండలం తాహాశీల్దారు ఎం.వేణుగోపాల్ ,డిప్యూటీ తాహాశీల్దారు టి. రవిశంకర్ అట్లూరు ఎస్సై కేసి రాజు, ఆర్.ఐ. ఎస్. కరిముల్లా మండల సర్వేయర్ వి.శ్రీనివాసన్. వీఆర్ఓ. కె.సుబ్బన్న రెవిన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలి

**ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో విగ్రహాలను తయారు చేయకుండా కఠిన చర్యలు తీసుకోండి : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**




అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాలో వినాయక చవితికి మరియు దసరాకు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో విగ్రహాలను తయారు చేయకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, ఆర్ డి ఓ లు, మునిసిపల్ కమిషనర్లు, డిపిఓలతో కూడిన పర్యావరణ పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట మున్సిపల్ కమిషనర్ రాంబాబు, వినాయక చవితి మరియు దుర్గ పూజ పండుగల సమయంలో విగ్రహాలను తయారు చేయడం మరియు నిమజ్జనం కోసం, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన మార్గదర్శకాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నీటి వనరులు తక్కువగా ఉన్నాయని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. రాయచోటి, మదనపల్లి, రాజంపేట, బి.కొత్తకోట, మునిసిపాలిటీలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలు తయారు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అధిక మొత్తంలో జరిమానాలు విధించాలని ఆర్డీవోలకు మరియు మునిసిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలు తయారు చేస్తున్న వారిపై సంబంధిత చట్టాలను ఉపయోగించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో విగ్రహాల తయారీ నియంత్రణకు ఎస్ఓపిని తయారు చేయాలని ఆర్డీవోలను మరియు మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. వినాయక చవితికి మరియు దసరాకు విగ్రహాలను మట్టితోనే తయారు చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను మాత్రమే ప్రజలందరూ వినియోగించి పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసు, రాజంపేట మున్సిపల్ కమిషనర్ రాంబాబు, డిపిఓ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు, బద్వేలు స్టాప్‌రిపోర్టర్, బద్వేలు రూరల్, బద్వేలు అర్బన్, గోపవరం, బి.కోడూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

సూర్య www.SURYAA.com
17 బుధవారం, జూలై 2024

## వీధి కుక్కల బెడద తీరేదెలా?



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ వీధి కుక్కల బెడదతో ఇప్పుడు ప్రజలు బెంబేలెత్తుతు న్నారు. వీధి కుక్కలు చిన్న పిల్లలను, వృద్ధులను కరవడమే కాక, కోళ్లు , మేకలు, గొర్రెలపై దాడులు చేసి వాటి ప్రాణాలు తీస్తున్నాయని, వీధి కుక్కల బెడద తీరేదెలా అంటూ ఆ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలకు వెళితే పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఇస్లాం పురం ఉర్దూస్కూల్, వంకబడి, వివేకానంద స్కూల్ ప్రాంతాల్లో చిన్నపిల్లలు స్కూలుకు వెళ్లాలన్న, ఆ ప్రాంతవాసులు వీధుల గుండా సంచరించాలన్న వీధి కుక్కల బెడదతో భయాందోళనకు గురవుతున్నారని, ఆ ప్రాంతవాసులకు కుక్కలు కరిచి ఇబ్బందులకు గురై ఆస్పత్రి పాలయ్యారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధికుక్కల బెడద తగ్గించాలని కోరుతున్నారు.

## కుష్టురహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం




కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్ : జిల్లాను కుష్టురహితంగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పని చేయాలని, జాతీయ కుష్టువ్యాధి గుర్తింపు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని డాక్టర్ రవి బాబు తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల వైద్యాధికారులకు, ఆరో గ్య కేంద్రాల నోడల్ ఆఫీసర్లకు జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ రవిబాబు, డిఎల్‌టిఓ ఈ కార్యక్రమము ఈ నెల 18వ తేదీ నుండి ఆగస్టు 02వ తేదీ వరకు నిర్వహించబడుతుందనీ, జిల్లాను కుష్టురహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని సమావేశము నందు డాక్టర్ రవి బాబు కుష్టు, ఎయిడ్స్, టిబి నివారణ అధికారి, మనోహర్ ఫిజియోథెరపిస్ట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, నోడల్ అధికారులు హాజరయ్యారు.

## అక్రమ ఇసుక దందాకు యువకుడు బలి



ప్రొద్దుటూరు క్రైమ్ మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలో యదేచ్ఛగా ఇసుక అక్రమ దందా కొనసాగుతుండగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సోమవారం అర్ధరాత్రి ఎస్ఈబి, టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల నుంచి తప్పించుకొని పారిపోయే ప్రయత్నంలో ట్రాక్టర్ బోల్తా పడింది..ఈ క్రమంలో ట్రాక్టర్ క్రింద పడి పెద్దయ్య అలియాస్ ప్రతాప్ అనే యువకుడు మృతి చెందాడు. చాగలమర్రి మండలం గొట్లూరు గ్రామానికి చెందిన పెద్దయ్య అలియాస్ ప్రతాప్ పొట్టకూటి కోసం ప్రొద్దుటూరుకు వచ్చినట్లు తెలుస్తోంది. ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తూ ఉండే వాడు. ఐతే ట్రాక్టర్ ఓనర్ తప్పని పరిస్థితులు కావడంతో పోవాల్సిందే అన దంతో పెద్దయ్య వెళ్లి మృతి చెందాడని కుటుంబీకులు వాపోతున్నారు.

## గ్రామ సచివాలయ స్టోర్ రూంకు నిప్పుపెట్టిన దుండగులు

### అగ్నికి అహుతైన సామాగ్రి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మండలం,కొత్తఇండ్లు గ్రామ పంచాయతీ నందు సచివాలయ పరిధిలోని స్టోర్ రూంకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టదంతో గ్రామ పంచాయతీకి రూ.5 లక్షలు ఆస్తినష్టం సంభ వించింది. మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంతో గ్రామ పంచాయతీకి సంబందించిన పారిశుద్య, నీటిసరఫరా సచివాలయ సామాగ్రి కాలిపోయినట్లు అధికారులు తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపట్టడంతోపాటు ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా చూడాల్సి వుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బొప్పాయి సాగు కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - ఎకరానికి రూ.2 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి

### - కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య డిమాండ్



కలికిరి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలికిరి మండలం మూరేవాండ్లపల్లి పంచాయతీ టేకులకోనలో రైతు వెంకటరమణ పండించిన బొప్పాయి తోటను గుట్టపాళెం పంచాయతీ సి.బర్నేపల్లిలో రైతు గంగిరెడ్డి బొప్పాయి తోటను వాయల్పాడు, గుర్రంకొండ తదితర మండలాల్లోనే గ్రామాలను ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పి.యల్. నరసింహులు, కార్మిక సంఘం నాయకులు సాంబశివ, నరసింహులు, స్థానిక బొప్పాయి సాగు రైతులు కె.రామకృష్ణ, యం.గంగిరెడ్డి, గంగరాజు, వేణు గోపాల్ డ్రిప్పు రమణ, రామ్మూర్తి కలిసి నాసిరకం నారు వల్ల నష్టపోయిన బొప్పాయి తోట్లను పరిశీలించారు. రైతుల పరామర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపోయిన బొప్పాయి సాగు రైతులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పి.జములయ్య మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కలికిరి, వాయల్పాడు, గుర్రంకొండ తదితర మండలాల్లో 200 ఎకరాల్లో 100 మంది కౌలురైతులు మదనపల్లిలో శేఖర్‌రెడ్డి నర్సరీ నుంచి,కలికిరిలో ఎల్లారెడ్డి నర్సరీ, రాజన్న నర్సరీల నుండి బొప్పాయి మొక్క రూ.11 నుండి 12 రూపా యల చొప్పున కొనుగోలు చేసి బొప్పాయి సాగు చేశారని ఒక్కొక్క ఎకరానికి 1000 మొక్కలు నాటారని ఎకరానికి రెండు లక్షల రూపాయలకుపైగా పెట్టు బడి పెట్టారన్నారు. బొప్పాయి సాగు చేసిన వారందరూ చిన్న,సన్న కారు కౌలు రైతులేనన్నారు. ఎకరానికి రూ. 35 వేల నుండి 40,000 వరకు లీజు చెల్లించి సాగు చేశారని అన్ని రకాల సస్యరక్షణ చర్యలు కూడా తీసుకున్నారని ఐనప్పటికీ సరైన దిగుబడి రాక తీవ్రంగా దెబ్బతిన్నారన్నారు. 7నెలల తర్వాత సాధారణంగా బొప్పాయి పంట చేతికి వస్తుంది. కానీ ఐదు నుంచి ఆరు అడు గులు ఎత్తు పెరగాల్సిన బొప్పాయి మొక్క ఎనిమిది అడుగులు దాకా పెరిగింది. పూత పూసి పిందే వచ్చింది కానీ కాయ మాత్రం సైజు పెరగలేదు. రంగు రాలేదు. పైగా ఆ కాయ చెట్టుకు నిలబడటలేదన్నారు. ఒకవైపు నాణ్యత రెండో వైపు సైజు లేకపోవడం వల్ల దిగుబడి తగ్గిపోయి నష్టపోయారన్నారు. అనం తరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా నాయకులు పి.యల్ నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే బొప్పాయి సాగు రైతులను ప్రోత్సహించడానికి నర్సరీలను ఏర్పాటు చేసి నాణ్యత కలిగిన బొప్పాయి నారును రైతులు అందరికి అందించాలని కోరారు. బొప్పాయి సాగులో కౌలు రైతులే 99 ఉన్నందున వారందరికీ కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున పంట రుణాలు ఇవ్వాలని, బొప్పాయి పంటలకు పునద్దరించిన వాతావరణ పంటల భీమా పథకంలో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ పర్యటనలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, బొప్పాయి సాగు రైతుల నాయకులు కె.రామకృష్ణ, వి వెంకటరమణ, పి.వేణుగోపాల్, పి.అనిల్ డ్రిప్ రమణ, వి.రామమూర్తి, ఎం.గంగరాజు,జి.శ్రీనివాసులు ఎన్.సత్యం, కే.గంగిరెడ్డి యాదవ్ పాల్గొన్నారు.

## ఫుడ్ టెక్నాలజీ డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియ, ఉద్యోగ అవకాశాలు

పులివెందుల మేజర్‌న్యూస్ : ఫుడ్ టెక్నాలజీ డిగ్రీతో అపార అవకాశాలు ఉన్నాయని పులివెందుల కాలేజీ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్.ఎస్. బేగ్ తెలిపారు. పులివెందుల కళాశాలలోని కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఫుడ్ టెక్నాలజీ కోర్స్ లో చేరుటకు అప్లికేషన్స్ ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా బై.పి.సి ఫార్మర్స్ కోటా మరియు నాన్ ఫార్మర్స్ కోటా విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా ఆగస్టు 2 వ తేదీ వరకు, లేట్ ఫీజుతో ఆగస్టు 12వ తేదీ వరకు స్వీకరింపబడతాయని తెలిపారు. ఎం.పి.సి విద్యార్థులకు ఫార్మర్స్ కోటాలో అప్లై చేసేవారు ఈ నెల 29వ తేదీ వరకు ఆఫ్ లైన్‌గా స్వీకరింపబడతాయని తెలిపారు. అడ్మిషన్లుకు సంబంధించి అప్లికేషన్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వెబ్ సైట్(angrau.ac.in) నుండి పొందవచ్చని, ఏపీ-ఈఏపిసిఈటిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు తమ కళాశాలను వెబ్ ఆప్షన్ ద్వారా ఎంపిక చేసుకోవాలని కోరారు. ఈ ఫుడ్ టెక్నాలజీ కోర్స్ అభ్యసించిన వారికీ ఆహార అనుబంధ రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో ప్రొడక్షన్, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్లు, ప్రభుత్వ రంగంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు, పేటెంట్ ఆఫీసర్లు, ఇతర రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ విభాగాలలో అవకాశాలు ఉన్నాయన్నారు.ఇంటర్మీ డియట్ ఎం.పి.సి లేదా బై.పి.సి పూర్తి చేసిన విద్యా ర్థులు ఏపీ-ఈఏపిసి ఈటిలో ర్యాంకులు సాధించి తమ కళాశాలను వెబ్ ఆప్షన్ ద్వారా ఎంపిక చేసుకోవా లని కోరారు. తమ కళాశాలలో పూర్తి స్థాయి ఆధునిక ప్రయోగశాలలు ఉన్నాయని అన్నారు. కళాశాలలో విద్య పూర్తి చేసిన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో విశ్వ విద్యాలయాల్లో ఫెలో షిప్‌కు ఎంపికయ్యారని అన్నారు. మల్టీనేషనల్ కంపెనీలలో మంచి జీతంతో ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు. ఫుడ్ టెక్నాలజీ డిగ్రీ అడ్మిషన్‌కు సంబంధించి అన్ని రకాల వివరాలు అప్డేట్స్ తెలుసుకొనుట కొరకు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వెబ్ సైట్ ను తరుచుగా చూడమని సూచించారు. విచారణ కొరకు పులివెందుల కాలేజీ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ నెంబర్ 9177776 692కు నేరుగా కాల్ చేసి ఫుడ్‌టెక్నాలజీ డిగ్రీ అడ్మిషన్ వివరాలు తెలుసుకోవచ్చని తెలియచేశారు.

## కేశాలు దానం చేస్తున్న మహిళలు, చిన్నారులకు కృతజ్ఞతలు

### హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి ముఖ్య కేంద్రంగా రక్తదానం,ఫుడ్ బ్యాంక్స్, సానిటరి ప్యాడ్ బ్యాంక్స్, బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతో పాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగా అయిన తోడుగా నిలవాలనే గొప్ప ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్యక్రమానికి మహిళలు, చిన్నారులు స్వచ్ఛందంగా తమ కేశాలను దానం చేసి గొప్ప మనసస్సును చాటుకుం టున్నారు.మదనపల్లి డైరీ డే ఐస్ క్రీమ్ చంద్ర శేఖర్ రెడ్డి కుమార్తె జోషిత హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చేసి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచారు.కేశాలు దానం చేసిన జోషితకు ప్రశంస ప్రశంస పత్రంతోపాటు పూలమొక్క బహుకరించి హెల్పింగ్ మైండ్స్ బృందం అభినందించింది. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూ బక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితుల తలపెట్టిన కేశాల దానంలో ఇప్పటికి 51 మంది కేశాలు దానం చేశారని, కేశాలు దానం చేస్తున్న మహిళలు, చిన్నారులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కేశాలు దానం చేసిన జోషిత మాట్లాడుతూ కేశాలు దానం చేయడానికి తన తండ్రి ఎంతోగానో ప్రోత్సహించారని, కూతురు దాతృత్వం పట్ల చంద్ర శేఖర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, అజయ్, దినేష్ పాల్గొన్నారు.

## శివ కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం



పీలేరు మేజర్ న్యూస్ పీలేరు నియోజకవర్గం వాయల్పాడు మండలంలోని శివ కువైట్ ఎడారి లో దుర్భర జీవనం గడుపుతున్న వాల్మీకి పురం చింతపర్తి గ్రామానికి చెందిన శివ కుటుంబానికి మంగళవారం జనసైనికులు ఆర్థిక సాయం అందించారు. శివ నెల రోజుల క్రితం ఉపాధి కోసం కువైట్ వెళ్లగా అతడిని ఎడారిలోని నిర్మానుష్యంగా ఉన్న స్థలంలో కోళ్లు, పావురాలు, కుక్కల పెంపకం విధులు కేటాయించడం, అక్కడ శివ పడుతు న్న బాధలను సెల్ఫీ వీడియో ద్వారా వైరల్ చేయడంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించిన విషయం తెలిసిందే. శివను ఇండియాకు తీసుకు రావడానికి మంత్రి లోకేశ్ ఇప్పటికే విదేశాంగశాఖ అధికారులతో చర్చించి బుధవారం ఇండియా కి రప్పించే ప్రయత్నం చేస్తారు. ఈ క్రమంలో జనసేన పీలేరు ఇంచార్జ్ బెజవాడ దినేష్ వారి బృందంతో శివ భర్య శంకరమ్మ, కుమార్తెలు వెన్నెల, వనితలను విచారించి అతను క్షేమంగా తిరిగి వస్తాడని భరోసా ఇచ్చారు. దీంతో పాటు శంకరమ్మ కుటుంబానికి బియ్యం, కూరగాయలు, డబ్బు ఆర్థికసాయం అందజేశారు. ఈ సహాయం చిన్నదే కానీ జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి శివ ఇండియా వచ్చాక అతనికి పర్మనెంట్‌గా ఏదో ఒక పని తీసిస్తామని కుటుంబ సభ్యులకు బెజవాడ దినేష్ ధైర్యం, భరోసా,హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో జనసైని కులు బత్తల నవీన్, నాగార్జున, ప్రశాంత్, రెడ్డెప్ప, శ్రీనాథ్, మార్టిన్ సుధాకర్, ప్రకాష్, కిషోర్, నాగరాజా, జగదీష్, బాలాజీ, శివ, మహేష్, శరత్, శేఖర్, భాస్కర్, శీనా, చిరు తదితరులు పాల్గొన్నారు.